7681

శ్రీ ఆంధ్రసర్వస్వము

సచిత్రమాసపత్రిక

సంపాదకుఁడు

ఏ.సి.పి. వెంకటరావు

AN ILLUSTRATED MONTHLY
TELUGU MAGAZINE PUBLISHED

To Depict Andhra Genius

మహావాక్యము

తెలుఁగదేల యన్న ♦ దేశంబు తెలుఁగేను
తెలుఁగు వల్లభుండ ♦ దెలుఁగొకండ
యెల్లనృపులు గొలువ ♦ నెఱుఁగవే బాసాడి
దేశభాషలందు ♦ దెలుఁగు లెస్స

—శ్రీకృష్ణదేవరాయలు

రాజమహేంద్రవరము

సంపుటము   సంచిక

కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

స్వీయ చరిత్రము



మనదేశములోఁ దమచరిత్రము తామే వ్రాసికొను నాచారము తొలినుండియు లేకపోయినను గొంతకాలమునుండి మాత్రము కలిగియున్నది. ఆ యాచారము ననుసరించుకొని నామిత్రులు నన్నుఁ బ్రోత్సాహించుటచేసి నాది యొక చరిత్ర మని చెప్పుటకుం జూపఁ దగ దనుకారణంబున నాకిష్టము లేకపోయినను నాజన్మాదికమును యథార్థముగాఁ బ్రకరణశుద్ధిం జేసి సంగ్రహంబుగా వ్రాసి లోకమునకు సమర్పించుచున్నాఁడను. నే నెందులకుం గొఱమాలినవాఁడ నయినను నాపూర్వులు మహానుభావు లనియు మహోత్తము లనియు మహాసమర్థు లనియు గర్వించునంతరంగము గలవాఁడను. గావున "చెట్టు పేరు చెప్పుకొని కాయలమ్ముకొనునట్లు" నేను బ్రవర్తించుచుంటి నని పెద్ద లూహింతురు గాక.

మాది కౌశికగోత్రము. కౌశికుఁడు (విశ్వామిత్రుఁడు) కులగురువుగా నుండునది గావున మాసంతతి కాపేరు రూఢం బయ్యె. మాపూర్వులు శ్రీవిద్యోపాసకులై శ్రీదేవిపాదసమారాధనము చేయువారు గావున శ్రీపాద వారనియుం బ్రసిద్ధిఁ గాంచిరి. ఇందుమాసంతతివారు ప్రతిసంవత్సరమును అందు ముఖ్యముగ వివాహాదిశుభకార్యములు వచ్చినప్పుడు "రావిచెట్టుబ్రాహ్మణుఁడు" కులదైవముగా వానిం గొలుచు నాచారము కలదు. మున్ను మావారిలో నొక విద్వాంసుఁడు విద్యార్థులకు విద్య గఱపుచుండువాఁట. ఒకనాఁ డాయన తన శిష్యుఁ డగు బ్రాహ్మణబాలు నొకని భోజనపాత్రలకై పొలమునకేగి యాకులు తెమ్మనెనట. ఆబాలుఁ డట్లు పొలమునకేగి యొకపెద్దరావిచెట్టులో నున్న మఱ్ఱిచెట్టెక్కి యాకులు గోయుచు దైవవశమునఁ గ్రిందఁబడి చచ్చెనట. అత్యంతశోకము నితరశిష్యులతో నుపాధ్యాయుఁ డచటఁ జని న్యాయముఁ దైవబోధనిం గని దుఃఖాక్రాంతచిత్తుండై వానిపైఁ గల్లు వేయుట మానివేసి యాకానిచెట్టుక్రింద వాని యూర్ధ్వదైహికక్రియ లొనరించి యది మొదలుకొని తనవంశస్థులందఱు ప్రతివర్షము వారావిక్రింద వాని వర్షాంతికమున్నట్లు కట్టడి చేసెనట. ఆ యాచారమును బురస్కరించుకొని ప్రతివర్షము నేఁడో రావిక్రింద మావంశస్థు లాబ్రాహ్మణు నారాధింతుఁగట. వివాహములలో ముఖ్యముగను నీయపసవ్యకర్మము చెనెత్తియే శుభము చేసికొనుచుందురు. లేకున్న చెనో కీడు గలుగునని ధృఢముగ మావారికి గలిగియున్నది. అది మొదలు కామేశ్వర్యాదులలో కులదైవమైనట్లు మాకు రావిచెట్టుబ్రాహ్మణుఁడు కులదైవమై యుండెను. ఇట్టిమావారు విశ్వామిత్రుని కటాక్షపాత్రులైనవారు గావున మాసంతతివారిలో నాబోఁటివాండ్రు కొందఱు తక్కఁ దక్కినవా రందఱును మహాసమర్థు లనియు దైన్యము లేనివా రనియుఁ జెప్పవలసించుచున్నాను. నాకప్పుడు మునిగురుముఖ్యు లేమియు నెంటకున్నను వారిగోపము మాత్ర ముంటినది. మున్ను మాశాఖవారు గోదావరీమండలమునందలి శ్రీరామునకు సమీపమందున్న గుమ్ములూరను గ్రామంబున నుండువా రని వింటి. నాకు లభించిన వంశవృక్షమునుబట్టి మాశాఖలో మొదటివారు శ్రీపాద పేరయ్యగారు. వారికి అన్నసోమయాజులుగారు. వారికిఁ బేరయ్యగారు. వారికి గంగాధరుఁడుగారు. వారికి సర్వేశ్వరదీక్షితులుగారు. వారికి వెంకయ్యగారను వెంకటసూరిగారు. వారికి సుబ్రహ్మణ్యముగారును సర్వేశ్వరదీక్షితులుగారును. సుబ్రహ్మణ్యముగారికి వెంకటసోమయాజులుగారు. వారికి నేనును నాతమ్ముఁడు రామకృష్ణశాస్త్రియు బుట్టితిమి. ఇందుఁ జెప్పఁబడినపూర్వులందఱును వేద

శాస్త్రశ్రౌతవిద్యావిశారదులు, తపస్సంపన్నులు. నాతాతగారు సర్వేశ్వరదీక్షితులుగారు వేదశాస్త్రము లభ్యసించి మహావిద్వాంసు లగుటయే కాక గోదావరీమండలమందలి రఘుదేవపురము రాజధానిగా గల మందపాటివారిసంస్థానమున మంత్రిపద మధిష్ఠించి మన్నింపఁబడినవారు. వారిసహధర్మచారిణి తాళ్ళపూడిగ్రామవాస్తవ్యులగు వారణాసి కేశవావధానిగారి పుత్రికారత్నము. పాపసోమిదేవమ్మగారు. ఆమె తనతండ్రి విద్యార్థులకు నధ్యాపనము చేయించుచుండుట విని యజుర్వేదమున ఘనాంతము గను శ్రౌతము నందు నాంతిమును నేర్చికొనినవిదుషీరత్నము. ఆమెకు వాక్సిద్ధియు సమానమును నత్యంతాద్భుతదర్శనము. ఆమె సాత్త్వికి సాటివచ్చునది యని ప్రసిద్ధికలదు. మాతాతగారు సుబ్రహ్మణ్యముగారు సంపూర్ణవేదాధ్యయనము చేసినవారు. ఇల్లు విడిచి వారు మలికొండపాటున కొప్పాకయను చోట సర్వదా తపస్సు చేసికొనుచుండువారు. మాతండ్రిగారు వేంకటసోమయాజులుగారు వేదశాస్త్రశ్రౌతము లెఱింగిన విద్వాంసులై కోటరామభూపతిదేవుగారి యాస్థానములో 20 సంవత్సరములు మంత్రిపద మధిష్ఠించి పేరు గాంచినవారు. వారి కుభయభాషాపాండిత్యము కవిత్వమును సంగీతము. పురాణపఠనము వారికిం గాడికివచ్చు రుచి యొకరికిం గుదురుటగది. వారికి జ్యోతిషమునందును వైద్యమందును మంచిప్రవేశము గలదు. వారిచేతితో గల్పాని నూటి ముచ్చిన నది చింతామణి యగుచుండుటం జేసి వారికి నమృతహస్తు లని పేరు వచ్చినది. ఈవాసనంబట్టి యేకాంబోలు నిప్పుడు నాతమ్ముఁడు మంచివైద్యుఁ డని పేరు పొందియున్నవాఁడు. కోటరామభూపతిదేవుగారి యొద్దఁ బని చాలించుకొనినవెనుక మా తండ్రిగారు మరల జన్మభూమి యగు కాటవరమను గ్రామమునఁ గాపురం బుండి సాగ్నిష్టోమము చేసి రాజమహేంద్రవరములో ప్లవసంవత్సర ఆశ్వయుజ శుద్ధద్వితీయా సోమవారంబునఁ బరమపదంబు నొందిరి. వారి జననము సర్వజిన్నామసంవత్సర వైశాఖబహుళత్రయోదశీ సోమవారము. నామాతామహులు కల్లూరివారు. వారును యజ్ఞయాగములు చేసిన కుటుంబములోనివారు. నామాతామహుఁడు కల్లూరి సుబ్రహ్మణ్యసోమయాజులుగారు వేదశ్రౌతములం దుపమానపండితులు. వారిపుత్రికయును నామాతృదేవతయు నగు వేంకటసుబ్బసోమిదేవమ్మగారికి శ్రుతపాండిత్యముగాఁ గొన్ని వేదముపనసలును, కొన్ని సామములును వచ్చును. మాతల్లిదండ్రులకు నాకన్న ముందు పదుగురు పుట్టిపోవుటం జేసి నాకు ముగులబాగలం బోగి రనుం స్థాపించే. ఆపోయినవారిలో లక్ష్మీపతి యను నాయగ్రజుఁడు శ్రీరామాంకితఫాలభాగుఁడట! అతఁడు సప్తవింశసంఖ్యాకుఁ డనియు తాజీవించిన మూఁడునాలుగు సంవత్సరములలో నచ్చెరువగు చర్యలు ప్రదర్శించె ననియు మాతండ్రిగారే నాతోఁ జెప్పినారు.

వారియనంతరమున నేను బుట్టితిని. నావెనుక మఱియిద్దఱాఁడువాండ్రును, ఒక మగవాఁడును బుట్టిరి. నేను గోదావరిమండలములో పెద్దాపురపు డివిజనునకుఁ జేరియున్న దేవరపల్లె యను గ్రామములో శాలివాహనశకము 1788సంఖ్య నెసంగునట్టి క్షయసంవత్సర రాశ్వయుజబహుళషష్ఠీ సోమవారము (29 అక్టోబరు 1866 సం.రం) రాత్రి నాలుగుగడియలకుఁ బునర్వసునక్షత్ర తృతీయపాదమున మిథునలగ్నమున:—

లచ			కే
శు	రాశి		గు
రా	ర.శ		బుకు

	శ		రా గు.క
శు	అంశ		
ల బు కే			

ఇట్లు గ్రహంబు లమరి యున్నప్పుడు జన్మించితిని. మాతండ్రిగారు మంచిస్థితిలో నుండఁగాఁ బుట్టినవాఁడను, బడుగులు పోయిన వెనుకఁ బుట్టినవాఁడ నగుటచే మాతల్లిదండ్రులు నన్ను మిక్కిలి గారాబంబునఁ బెంచిరి. చిన్నతనంబున నాకు మంచు పట్టు నాల కలిగి యుండును. నేను నా పసితనంబున వేనరపల్లిలో మా మాతామహి కల్లూరి లక్ష్మీ సోమిదేవమ్మగారి యొద్దను, మేనమామల యొద్దను కొంతకాలము పెరిగితిని. నా కైదారుసంవత్సరములలోని నాసంగతి నా కిప్పటికిని లీలగా జ్ఞాపకములో నున్నది. నాబాల్యపు లదుటను చేసినగాంబము చేసినే నాకు శిక్ష తక్కువ యైనది. ఆలోపమిప్పటికిని నాకుఁ దీఱనే లేదు. పసితనమునందే పఱుగు నాకక్షరజ్ఞానము ప్రాప్తముగా లేదనియే చెప్పవచ్చును. అక్షరాభ్యాసము మావారు నైదవయేటం జేసిరి. పదియవయేఁట వ్యాకరణికులలో నుపనయన మైనది. బాల్యమునఁ బుట్టిన వెంట్రుకలు నటనేసెయుంచిరి. పిమ్మట నేను తెలుఁగుబడులలోనికిఁ బోయి కొంచెము పదునగ్రాయ నేర్చితిని. బడిలో నేను చాలకాలము బడిపెద్దగా మాఱ్యాలంబట్టి యుంటివాఁడను. అవనువుమన్నప్పుడు ప్రతిశబ్దమునకు నర్థము తెలిసికొనుచుండువాఁడను. ఆపదుపే యిప్పటికి నాకవిత్వమున కాధారమైనది. నేను తెలుఁగు కావ్యము లేమియుఁ జదువ లేదు. అంతయును శ్రుతపాండిత్యమే. ఆ కాలమున మాయూరి కరణముగారి యింట రేలు పురాణకాలక్షేప ముండెను. ప్రతిదినము నే నటఁ బోయి వినుచుండువాఁడను. అదియే నాసాహిత్యజ్ఞానము. అప్పుడే నాకు రామాయణభారతాదికథలు తెలిసినవి. తరువాత కాటవరములో నే యివటూరి నాగలింగశాస్త్రులవారి యొద్దఁ గావ్యనాటకాలంకారాది గ్రంథములను వ్యాకరణమును జదివితిని. అప్పుడు మధిర సుబ్బన్న దీక్షితకవి నాకు సహాధ్యాయి. ఆకావ్యములు చదువునప్పుడే కవిత్వాభ్యాసము కలిగినది. ఆలోనే వాజపేయయాజులపావయ్యసోమయాజులు గారియొద్ద శ్రౌతిముభ్యసించి పార్థివసంవత్సరములో మా తండ్రిగారి యాజ్ఞికమునకై వాక్యాన్వయము చేసితిని. మా మేనమామ కల్లూరి బ్రహ్మసోమయాజులు గారు విద్యార్థులకుఁ జెప్పుచుండ విని స్వయముగను పదికాలుకు గ్రమముల కాండమును దెలిసికొంటిని.

నాకుఁ బదునారవ సంవత్సరమైన యీశ్వరలో మొదటివివాహము దాక్షారామపురంబునజరిగినది. అకన్య వాజపల్లి లక్ష్మీనరసింహదీక్షితులు గారి పుత్రిక. నా తండ్రిగారి సవతిల్లియుఁతుర కూఁతురు. ఆసంబంధము కొంచెమించుమించు మేనరికము నంటిదే. ఆప్రథమభార్య సౌందర్యవతి గాకున్నను గుణవతి. పతిభక్తియు గాలు. మాకిద్దఱకును నొకదినమునైన వైమనస్యము గలదు. ఆమె యందు మాత్రము నాకుఁ బ్రేమ పుట్టినదికాదు. ఆమెను నేను కష్టపెట్టితి ననియే చెప్పవ్వాను. ఆమె వ్యయసంవత్సరములో కాలధర్మము నొందినది. మరణానంతరమునఁ దద్విచారము నన్ను మిక్కిలి వేధించెను. నాకుఁ బదునెనిమిదవసంవత్సరమునం దన్నపానమును సగము విడచుచున్నందున మంచి పేరు వచ్చినది. నానీతిమాలి స్త్రీవిషయములో మాత్రము పెద్దపేరువచ్చిన దని చెప్పుకొనక తప్పదు.

నాకుఁ జిన్నతనమునుండియు దొంగిలించిన పన్నవహాము. నేను నాయజ్ఞానములో నొక బ్రాహ్మణుని పెండిక్కట్టువేసిన చిన్నసామును కాయ దొంగిలించి కొంతసేపటికి కాని యది మాయింటిలోఁ బడవై చిన దని తెచ్చి వానికిచ్చినట్లు జ్ఞాపకమున్నది. ఇంతకన్న నే నేమియు నొక్కనాఁడైన పరులసొమ్ము దొంగిలింపలే దని చెప్పఁగలను. అయినను దీనిని లోకము నిర్ణయించును గాక. నాకు భూతదయ గలదు. చేతనగునంతలోఁ బరోపకారము చేయవలయు ననియే తలంచుచుందును. గాని యసమర్థత నన్ను మిక్కిలి పీడించుటచే నట్లు చేయఁజాలనివాఁడనై యుండుచుంటిని. నా కెట్టిమాట లైనను వైకి పెల్ల గ్రక్కుటయే కాని లోపలఁ బెట్టుకొను స్వభావము లేదు. అందుచేతనే నేను పెక్కుమం

దికి ప్రియుఁడను గావలెనని వచ్చినది. నాకు సత్యమందుఁ బ్రీతియు కలదు. చిన్న చిన్న యబద్ధములు తప్ప పెద్దవియును బయలను భంగింపునట్టి యసత్య మేదియు నాచే నెందును చెప్ప సాహసించుచున్నాను. రాజమహేంద్రవరము నందలి నాస్థలము సరిహద్దుగోడలను గూర్చిమై పొరుగువారు స్థలము కలుపుకొనిరని నేను వ్యాజ్యము తెచ్చితిని. ఆ వ్యాజ్యములో నా సాక్ష్యము చేసిన పిదప వారును గలుపుకొనిన స్థలమును వదలుకొన్నారు. ఇతర్వార లనేకప్రమాణము లున్నవి. నేను పరులబాధలు చూచి సహింపఁజాలను. నాకుఁ బ్రాణిహింసయన్నఁ బరితాపము గలుగును. చిన్నతనమున నే నొకనాఁడు పెరటిలోఁ బొట్టగాదు నెట్లునకుఁ ద్రవ్వుచుండ భూమిలో నున్న యడ్డపురుగు నాచేతిలోనిగడ్డపారకుఁ దగిలిచచ్చినది. అప్పుడు నేనెంతో పరితపించితిని. అట్లు జీవహింసకుఁ దపించు స్వభావము గలవాఁడ నయినను నేను 1, 3 పాములను, కొన్ని తేళ్లను, నల్లులను, పేలను జంపినవాఁడనే. నా కాళ్లక్రిందఁ బడి యెన్ని జీవులు మృతినొందెనో తెలియదు. భూతదయ గలవాఁడ నైనను ఘాతుకులపట్ల నట్టిదయ లవమాత్రము నుండదు. నాకు జాతిమతద్వేషము లేదు. సర్వమతములు నాకు సమ్మతములే. అయినను స్వదేశాభిమానము మాత్రము లేకపోలేదు. బంధుప్రీతి కలదు కాని వారు కపటులైనచో వారియందు దురభిప్రాయమే. నన్నుఁ జంపసెంచినవాఁ డైన నాకడకు వచ్చి యిచ్చక మాడి నాతప్పు సైఁపు మనినంత వానిపై నాకు ద్వేష ముండదు. నాకుఁ దాటియాకుమంటవలె నిమేషములోఁ గోపము వచ్చును. అది యంతలోనే చల్లారును. పరులకు హానిచేయుతలంపు గలవాఁడెంతవాఁ డైన నెంతపండితుఁ డైన వానితో నాకు సంభాషణ ముండదు. వానిచెలిమికై నాచిత్తము కోరుచుండును. నా కభిమానము మెండు. చిత్తశాంతి తక్కువ. నాది మాటలబడు స్వభావము కాదు. నేను నా 28 వయేట పిఠాపురము హైస్కూలులో సంస్కృతపండితుఁడుగా నుండి 28--30 సంవత్సరములలో రాజమహేంద్రవరము మిషన్ హైస్కూలులో నుపాధ్యాయుఁడుగా నున్నప్పుడు కల్లూరి వేంకటరామశాస్త్రిగారు వృథాగా నామీఁద గలహించి నన్నుఁ దనశిష్యులను సుంకర రంగయ్యగారిచేఁ బత్రికాముఖమున దూషించి యున్నవారు. నేను శాంతిస్వభావము లేనివాఁడను గావున మరల నా గౌరవమాపత్రికను లేఁదీసి తన్ముఖమున వారికి వారికే బోఁగా మతియిన్ని నాకు వారే బాకీపడునట్లు ప్రతి తిరస్కారములను సమర్పించి యున్నాఁడను. వారికి గవర్నమెంటు ట్రయినింగు కాలేజీలో నుద్యోగము వచ్చినప్పుడు దానికన్నో భంగపాట్లు కలుగుపనులు చేసినాఁడను గాని కనుపరమేఁదఁ గొట్టుట న్యాయముగా దని విరమించితిని. ఇందుల కనేక దృష్టాంతములు కలవు. అట్టి వినోదమువంటును విద్వాంసులని వారిపై నాకు గౌరవము పోలేదు. వారియందు నాకు గురుభక్తి కలదు గావున నేనే పశ్చాత్తాపతప్తుఁడనై మరల వారియనుగ్రహపాత్రుండ నైతి. నన్ను వృథా యవమానించి నిందించిన వారైనను వారివలన గలుగు లాభమును వదలుకొని వారిం బరిత్యజింతు ననుట సత్యజన విదితము. దీని కుర్లాము జమీందారులును, ముక్త్యాల సంస్థానాధీశ్వరులును సాక్షులు. నాకుఁ బూర్వాచారములయందే ప్రియము. ఇప్పటి నవనాగరకుల యాచారములు నాకు గిట్టవు. పూర్వాచారము లని చెప్పి పిచ్చిపిచ్చి యాచారములను బోనను. అతి బాల్యవివాహము నంగీకరింపను గాని రజస్వలానంతరవివాహము మంచిదని చెప్పను. వితంతు వైన స్త్రీ బ్రహ్మచారిణియై నిగ్రహము కలిగి యుండఁ జాలనిచో నశాస్త్రీయమైనను ద్వితీయవివాహముం జేసికొని కులమునకు వెలిగా నుండవచ్చు నని నాయభిప్రాయము.

నేను కుమారసంభవము చదువుచున్నప్పుడు నాభావుకుఁడు మల్లాది వేంకటశాస్త్రిగారు "శాంతస్వార" యను శ్లోకముం జెప్పి నాకు గురువులు లఘువులు, గణములు నెఱింగించినారు. అప్పటను మాగురువుగారు వేదశాస్త్రముల లేపి ప్రాతఃశ్లోకములు

పుస్తకము మావద్దనుండఁ గొంతవ చేయవలయునని చెప్పుచుండుటంజేసి జ్ఞాపకార్థ మా యుశ్లోకముల మొదటి కొన్నిటినిఁ జేర్చి శ్లోకసూచకముగాఁ జేసి ప్రాతశ్లోకములు కొంతవ చేయుచుండువాఁడను. అదియే నా సంస్కృతకవిత్వమునకు మొదలు. ఇట్లే కౌముదీపఠనకాలమందును ఉపసర్గాదు లన్నియు శ్లోకములుగా జేసి పఠించుచుండువాఁడను. పిమ్మట సంస్కృతభాషలోఁ గొన్ని పుస్తకములు, స్తోత్రము మాత్రమే గాక నా బాల్యములో నొక కావ్యముఁ గూడ రచించితిని. అందు నేను 1000 పద్యముల వఱకుఁ జెప్పితిని. వానిలోఁ గొన్ని నశించిపోయినవి. శైశవము నను సౌకాలమున నాపను నేనవవర్షమున గొల్లప్రోలుగ్రామవాసులగు వల్లభరాజు సుబ్రహ్మణ్యకవి గారు మా గ్రామమునకు వచ్చియున్నప్పుడు వారు కవులని విని నా సహాధ్యాయుఁడుతో వచ్చి నాపరిచయము చేసి తెలుఁగుకవిత్వము నేర్చుకొనవలయునను వభిప్రాయము సూచించితిమి. వారేమియుఁ జెప్పలేదు గాని యతులు ప్రాసము లని చెప్పి "శ్రీరామ కథలకుఁ గొ" అను పద్యము నొక ఉదాహరణముగాఁ జదివినారు. మా కప్పటికిఁ దెలుఁగుమాటలు తప్ప నేమియుఁ దెలియదు. ఆ రాత్రి మేము "తోటపల్లిగ్రామమందు" అను కందము పెక్కుతప్పులతోఁ జేసి మఱునాఁడు వారికిఁ జూపితిమి. వారు మీకుఁ గవిత్వము వచ్చునని యాశీర్వదించి సులక్షణసారము చదువుఁడని చెప్పినారు. మేమట్లు చేసి తెలుఁగుకవిత్వము ప్రారంభించితిమి. మును ముందు మేమిద్దఱము కొన్ని పద్యములు రచించితిమి. ఆపద్యములలో మొదటిపాదమున హ్రస్వము రెండవపాదమున దీర్ఘము మూడవపాదమున సంయుక్తము నాల్గవపాదమునను స్వారము ఇట్లు ప్రాసము ఉచ్చేర్పుచుందుము. ఆగ్రామములోఁ దెలుఁగుకవిత్వము తెలిసినవా రెవ్వరును లేరు. మాకుఁ బుస్తకములే గురువులు. "పద్యం పద్యస్య లక్షణం" అనున్యాయమున నారాయణశతకాది సంకలితగ్రంథావలోకనమున లక్షణము నేర్చుకొనుచుండువారము. నేను శ్రీనాథునిగ్రంథము లన్నియుం జదివి అభ్యాసం దిట్టము గలవాఁడ నైతి. అప్పుడు నా పద్యములలోఁ దెలుఁగుపదము లెక్కువగాఁ బడుచుండును. నా సహాధ్యాయునకు సంస్కృతపదప్రయోగము నెక్కువ యిష్టము. మొదట మేము కలిసి కొన్ని పద్యములు చెప్పుచుండువారము. పిదప నేను నా 16వ సంవత్సరమునఁ జిత్రభానుసంవత్సరమున మొదటిగ్రంథముగా సత్యనారాయణోపాఖ్యానముం జేసితిని. అప్పుడు నేను నా సహాధ్యాయుఁడుఁ గలిసి గౌతమీమాహాత్మ్యము సంస్కృతగ్రంథము సంపాదించి అది రెండుభాగములు చేసి పూర్వభాగము నేను నుత్తరభాగ మతఁడును దాని నాంధ్రీకరించితిమి. నేను నా భాగము ప్లవసంవత్సరములోఁ బ్రారంభించి స్వభానుసంవత్సరమున ముగించితిని. నా గ్రంథములో ప్రథమాశ్వాసము 1900 సంవత్సరము యస్.యే. పరీక్షకుఁ బఠనీయగ్రంథ మైనది. తరువాత నేను మఱికొన్ని గ్రంథములు రచించితిని. నా నాటకరచనకు మొదటిదగు కలభాషిణీనాటకము 1902 సంవత్సరము రచింపఁబడి 1909 సంవత్సరము బి.యే. పరీక్షకుఁ బఠనీయగ్రంథముగా నెలకొల్పఁబడినది. అది మొదలు నేఁటివఱకును నాకు గ్రంథరచనయే వృత్తిగా నేర్పడినది. నా రచించిన గ్రంథములు నా భారతిపత్రికయందుఁ గొన్ని యుదాహరించితిని గాని నామిత్రులు కోరుటంజేసి మఱికొన్ని యిటఁ జేర్చుచున్నాను. గ్రంథములపట్టిక మాత్రమే యిక్కడ సూచింపఁబడును గాని వానియనుక్రమణికను, గాలనిర్ణయాదులను జేయఁబడలేదు. చిత్తగింపుఁడు.

గ్రంథముల పట్టిక

1	సత్యనారాయణోపాఖ్యానము	ప
2	సావిత్రీచరిత్రము	ప
3	చిత్రకళాకము	ప
4	గౌతమీమాహాత్మ్యము	ప
5	కాళిదాసవిలాసము	గ
6	శ్రీబాలకృష్ణచరిత్రము	గ
7	జగన్నాథమాహాత్మ్యము	గ

8	గజాననవిజయము	ప
9	కావేరీచరిత్రము	ప
10	ఆనందోదయము	ప
11	రఘువిజయము	నా
12	కనకగిరి	ప
13	వేంకటేశ్వరీయము	ప
14	ఏకావళీపరిణయము	ప
15	ప్రద్యుమ్నోపాఖ్యానము	ప
16	భగవద్విలాసము	ప
* 17	పతివ్రతలచరిత్రము	గ
* 18	రామకృష్ణపరమహంసీయము	ప
19	ఆంధ్రవేణీసంహారవిమర్శనము	గ
20	ఆంధ్రవిక్రమోర్వశీయవిమర్శనము	గ
* 21	ఇల్లిందకుంట రామాయణము	ప
○ 22	జీవికంటిరామాయణము	ప
* 23	శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిరూప్యనిర్వచనదైకాదశావతారి	ప
* 24	సకలఫలసారసంగ్రహము	గ
‡ 25	అమృతరాజీయము	ప
26	చాణక్యశతకము	ప
* 27	విజయాభ్యుదయము	ప
* 28	భవిష్యన్మహాపురాణము	ప
* 29	ప్రసన్నయాదవనాటకవిమర్శనము	గ
* 30	మాయావతీనాటకము	నా
* 31	సావిత్రీనాటకము	నా
* 32	భారతసారనాటకము	నా
‡ 33	వీరరుద్రవిజయము	నా
○ 34	స్వరాజ్యోదయము	నా
35	బొబ్బిలియుద్ధము	నా
36	వేణీసంహారము	నా
37	కలభాషిణి	నా
38	రాజభక్తినాటకము	నా
* 39	ప్రతాపరుద్రచరిత్రము	ప
40	సాహిత్యసీమవిహారనాటకము	నా
‡ 41	వీరసేనవిజయము	నా
* 42	వీరరుద్రవిజయము	ప
* 43	కమలినీపరిణయము	నా
‡ 44	బాలభోజరాజము	నా
○ 45	శృంగారపుష్పశతకము	ప
46	వేంకటనృసింహరాయచరిత్రము	ప
* 47	ఆంధ్రశాకుంతలనాటకవిమర్శనము	గ
48	కురుపాండవదాయభాగవిమర్శనము	గ
49	విజయవిలాసకృతివిమర్శనం	గ
50	లాడాయి బుద్ధిగాడు ప్రహసనం	ప్ర
51	భారతాంధ్రీకరణవిమర్శనము	గ
52	వేదాద్రిమాహాత్మ్యము	ప
‡ 53	శ్రీరామకుమారవిజయము	నా
54	శ్రీకృష్ణభారతము	ప
55	గౌరాంగప్రవచనము	గ
56	అనర్ఘావములు ఆశుకవిత్వము	గ
* 57	నన్నయభట్టారకచారిత్రవిమర్శనము	గ
58	ఆంధ్రభాషోపన్యాసము	గ
* 59	ఆంధ్రమేఘసందేశవిమర్శనము	గ
* 60	శ్రీకృష్ణరసాదానుబంధము	ప
* 61	లక్ష్మీసరస్వతీ సంవాదము	ప
* 62	కాళిదాసప్రహసనము	ప్ర
* 63	రావుబహద్దూరు	గ
64	తిలకమహారాజనాటకము	నా
65	గాంధివిజయధ్వజనాటకము	నా
66	భద్రాచలరామచరిత్రము	ప
67	సుదర్శనోదంతము	ప
* 68	సుందోపసుందనాటకము	నా
‡ 69	మహాభారతయుద్ధనాటకము	నా
○ 70	ఆంజనేయచరిత్రము	ప
○ 71	తిక్కనచరిత్రము	ప
72	దుష్టచతుష్టయము	ప
73	గ్రామ్యవ్యాకరణము	గ
* 74	అహల్య	నా

ఇందు—ప. వ్రాసినది పద్యము అనియు, గ. వ్రాసినది వచనము అనియు, నా. వ్రాసినది

నాటకము లనియు, ప్ర. వ్రాసినవి ప్రహసనము లనియు, శతకములు గలవి యసంపూర్ణము లనియు, శతకములు పెట్టినవి యముద్రితము లనియు, ౦ గుర్తు లు పెట్టినవి ముద్రించిన వనియును, తక్కినవి ముద్రితము లనియుఁ దెలిసికొనవలెను. ఇవిగాక దైవ ప్రార్థనములు, రాజప్రశంసలు, ప్రభుస్తుతులు, ఆశీర్వాదములు, స్వప్నములు, ప్రహసనములు, విమర్శనములు లోనగునవి అనేకములుగా రచించి యున్నాను. నా చారిత్రము లిప్పటికిం జేర్పఁ గలిగినవో నవ్వి టికి [illegible] సంవత్సర [illegible] నా కాలమునందు అనఁగా [illegible] సంవత్సర [illegible] నా ప్రథమ భార్య వెంకట [illegible] కాలధర్మము నొందినది. మరల వివాహ [illegible] కాలేదు. ఈ లోపల [illegible] గ్రంథములు రచించితిని.


నా [illegible] నుపూడి గ్రామ [illegible] లక్ష్మీనారాయణగారి తనూజ [illegible] విజయనగర [illegible] నుపూడి గ్రామమున వివాహము చేసికొంటిని. అవశ్యకమున నేను ఇనుకంటి వారి పేటకుం జేరవలం కార్యములం గు[illegible] దీసికొని వ్యవసాయము చేయించితిని. అవ్యవసాయములో నాకు 30 వేలరూప్యములు నష్టము వచ్చినవి. అవ్యవసాయమున నే బడినబాధ యింతయని చెప్పఁ జాలను. ఋణములు చేయుటం జేసి తండ్రిగారిచ్చిన అన్నింటి కన్న హెచ్చయి నన్ను బాధించినది. చేయునది లేక యేకాకినై దేశాటనము చేయఁ బ్రారంభించితిని. అష్టావధానశతావధానములు చేయ నభ్యాసము చేసితిని. పరులను స్తుతించి పద్యములు చెప్పవలనాటు నా కప్పుడే కలిగెను. దేశాటనమునకు మొదట జగ్గయ్యపేట యను గ్రామమునకుం బోయి యచట పేరూరి [illegible]నారాయణశ్రేష్ఠిగారి ప్రాపున ముప్పది వనులతో నత్యద్భుతముగా విచిత్రాష్టావధానము చేసితిని. అందు వ్యస్తాక్షరి, న్యస్తాక్షరి, లిఖితాక్షరి, నిషేధాక్షరి, దత్తాక్షరి, ఆకాశపురాణము, సమాపక ముచు [illegible]. "[illegible] పరిలువాతి [illegible]" ఇత్యాదిసమస్య లీయఁబడినవి. అందుఁ గృతకృత్యుఁడ నగుటం జేసి నాకట వేయిరూప్యములు లభించినవి. నైజాము దేశమంతయు వ్యాపకముగ [illegible]ములోఁ బర్యటనము చేసితిని. పెద్దపెద్ద సంస్థానము లన్నియుం జూచితిని. నైజాము రాష్ట్రములో నప్పుడు ప్రధానమంత్రి యగు శ్రీ రాజా [illegible] మహారాజా కిషన్ ప్రసాదబహద్దరువారి దర్శించి వారి [illegible] వారి దర్శన లాభము గలుగుటకు [illegible] నాయము [illegible], పోలీసుప్రధానోద్యోగి యగు [illegible] ముఖ్యులు [illegible] నా [illegible] [illegible] మహాయాబద్దు [illegible] వారి దర్శనము చేయింపుఁడని కోరితిని. వా రందుల కంగీకరించిరి గాని అది నాకు లభ్యము కాలేదు. గద్వాలవనపర్తి [illegible] సంస్థానముల ప్రభువుల హైదరాబాదులో దర్శించి కొంత సత్కారమును బడసితిని. [illegible] లయములోని కస్తూరిరంగరాజావారి దర్శనము చేసి వారి వివాహములో [illegible] మహాప్రభువుల సముఖమున సంస్కృతభాషలో శతావధానము చేసి మెప్పించితిని. ఆ యవధానములో అష్టావధాన [illegible]ములును నడచినవి. అట రామచంద్రశాస్త్రి యనునొక కాశీపండితుఁడు నన్నుఁ జాల బాధ పెట్టినాఁడు. అప్పుడే నాకుఁ గవిరాజబిరుదమును, స్వర్ణపతకములును బహుమానముగా వచ్చినవి. పిదప నచటినుండి గ్రంథములు కృతులిచ్చి వేలు విలువ గల భూములు మొదలగునవి సంపాదించితిని. వెనుకటి ఋణము 50 వేలవఱకును పెరిగినది. ఆఋణ మంతయు [illegible] గారి జీవితకాలములోనే తీర్చి ఋణపత్రములు తెచ్చి వారికి సమర్పించితిని. ఈ ఋణబాధలోఁ గొరంగి వద్దనున్న పోలేపల్లి [illegible] గ్రామవాసులు విశ్వనజియ్యన్నగారును వారిసోదరులును నాకు మిక్కిలి సాయము చేసినారు. ఆసంవత్సరమునకే నాకు

టౌను వచ్చినను నాజన్మభూమి యన్న యభిమానము నన్ను నిటు మరలివచ్చినది. అటులే నాయొద్ద జెళ్ళపిళ్ల వేంకట శాస్త్రిగారు కొంతకాల మధ్యయనము చేసినారు. వారి కవిత్వాదికము నాయొద్దనే నిర్మింపబడిన దని చెప్పనొప్పు.

అనంతర మా కాలపరము విడిచి నా 30వ వర్షమున రాజమహేంద్రవరమున నివాసమేర్పఱచుకొని చిన్నగృహమును ముద్రాయంత్రమును సంపాదించి దానికి కలావతి యని పేరు పెట్టి కాలక్షేపము సేయ మొదలు పెట్టితిని. ముద్రాయంత్రమునకు బూర్వమే 1899 జనవరి సంవత్సరములో కలావతి యను మాసపత్రికను మొదట చెన్నపురమున నెలకొల్పి దానిని 1900 సంవత్సరములో రాజమహేంద్రవరమునకు మార్చుకొని 11 సంవత్సరము లవిచ్ఛిన్నముగా సాగించితిని. అంత 'మానవసేవ' యను పత్రికను నాళము కృష్ణారావుగారివలన బొంది రెండుసంవత్సరములు దానిని సాగించితిని. "వందేమాతర" మను వారపత్రికను బెట్టి 14 పత్రికలు మాత్రమే ప్రకటించి కొన్ని ప్రతిబంధములచే నిలిపివేసితిని. మఱియు గౌతమి యను దైవందినపత్రికను స్థాపించి యొక సంవత్సరము నడపించితిని. అప్పట్లు ముద్రాయంత్రమువలనను నాగ్రంథములవలనను నాకుటుంబయాత్ర పరమోత్కృష్టముగా సాగుచుండినది. ఒరులకు బెట్టి నేను దినుచుండువాడను. ఎట్టియు కష్టమునందును నేను రాజభోగమే యనుభవించితిని గాని పుట్టినది మొదలు నేటివఱకును దైన్యమును బొంది యుండ లేదు. ముందుమాట చెప్పవలెను. నాకు ముప్పదిమూడవ సంవత్సర మగు వికారి సంవత్సరమున జ్యేష్ఠపుత్రిక విశాలాక్షియును శుభకృన్నామసంవత్సరమున నాద్వితీయపుత్రిక సావిత్రియును జన్మించిరి. ఇట్లు కుటుంబపోషణము జేసికొనుచు దేశయాత్రం జేయుచున్న సమయమున నిప్పుడు ఉర్లాముసంస్థానమునకు ప్రభువులుగా నున్న కందుకూరి బాలసూర్యప్రసాదరావు గారు లక్ష్మీప్రసాదరావుగారు ననువారిపరిచయము గలిగినది. ఉర్లాము సంస్థానమున కందుకూరి మహాలక్ష్మమ్మగారి యధికారానంతరమున వారికా సంస్థానాధికారము గలుగుటకు వారసత్వహక్కులను గాని నాకు బరిచితి గలిగినప్పుడు మాటికిని స్వాధీనము లేక యున్న సమయము. కాబట్టి స్వప్రభువులని గాని రాజమహేంద్రవరమునకు వచ్చినపుడు నాతో స్నేహము చేసి రెండుసంవత్సరము లుండిరి. వారికై నేనప్పు డెంత శ్రమపడితినో దేవునకే తెలియును. అప్పుడు నేను వారినిమిత్తమై గ్రామాంతరమున వెళ్లియున్నప్పుడు అందు లక్ష్మీప్రసాదరావుగారే ప్రతిదినము నా పుస్తకములవలనవచ్చిన ... సొమ్ము స్వీకరించినారు. వారిద్దరును తమ కుదురుదనుకు బదివేలరూప్యము లిచ్చెద మని తమవారసత్వపుహక్కును గలుగుచుండు మని నేను వలదన్నను వినక నన్ను ఉర్లాము మహాలక్ష్మమ్మగారియొద్దకు రాయబారము పంపినారు. నేను నాకది యిష్టము లేనిదైనను గాన ఉర్లామునకు వెళ్లి తొల్లి శ్రీకృష్ణునిరాయబారమువలె జేసి వచ్చి రాజీ కుదర లేదని వీరితో జెప్పితిని. అంతట గొన్నిమాసములకే మహాలక్ష్మమ్మగారు పరమపదించుటయు, వీరికా సంస్థానము వచ్చుటయు సిద్ధించినది. వారికా సంస్థానము వచ్చుట నాకు వచ్చుటగా నేను సంతోషించితిని. నేను ఉర్లామునకు బోయి రెండుసంవత్సరములట వారితో నుంటిని. వారికి బూర్వజ్ఞానము లేకపోయినది. నాపై ననుగ్రహము తప్పినది. అటులే నా కలావతీముద్రాయంత్రము నక్కడకు గొనిపోయి వారిలో బెద్దవారగు బాలసూర్యప్రసాదరావుగారిపరము చేసితిని. అది సుమారు 5 వేలరూప్యముల విలువ గలిగి యున్నది. వారు నా కొక కారణమున 3 వేల రూప్యములు మాత్ర మిచ్చిరి. అది నావలన బొందిన యుపకారమునకు గా దని వారి యభిప్రాయము. అంత నటనుండి నేను విడుదల బొందవలసినవాడనై యిల్లు చేరితిని. ముద్రాయంత్రము పోయినది. పత్రికలు పోయినవి. పుస్తకములు పోయినవి. పుస్తకవిక్రయము పోయినది. నాయుల్లాసము ... పోయినది. అగతికమైనది. ఒరులకు బెట్టుట పోయి

దేహా మునవభ్యాసము నాకులేదు. అప్పుడు నే నేమి చేయవలసియుండెనో పాఠకులే తెలిసికొందురు గాక. అట్టిసమయమున నేను శ్రీకృష్ణభారత మను పేర శ్రీమహాభారతము నాంధ్రీకరించుచున్నట్లు లోకమునకుఁ బత్రికాముఖముగఁ దెలిపియున్నది. అప్పుడే నాకుమార్తె విశాలాక్షికి వివాహము చేయవలసివచ్చినది. కొంచెము కట్నమిచ్చినచో నొకజమీందారి సంబంధము వచ్చుటకు సిద్ధమైనది. నాకుఁ గన్యావరశుల్కము లంగీకరింపనిస్వభావము కలదు. గావున వారిని త్రోసిరాజంటిని. వరాన్వేషణము చేయఁ దొడంగితిని. గాని తగిన సంబంధము లభింపలేదు. ఎట్టకేలకుఁ బోయినను గన్నవరమునుండియో వచ్చినది. నుగకుఁ బద శ్వేషణము మాని అప్పటికిఁ బ్రవేశపరీక్షయం దుత్తీర్ణుడై యున్న కల్లూరి కృష్ణ దీక్షితులుగారి కుమారుఁడు వేంకటసుబ్బరాయుఁ డను పిల్లవానికిచ్చి వివాహము చేయ నిశ్చయించితిని. ఉభయకుటుంబములఖర్చులు నేనే భరించి సాలంకృతకన్యాదానము చేసితిని. నాకిది వాఁడు 3 వేలరూప్యములు ఖర్చు చేయవలసివచ్చినది. అబ్బాయి మరిప్పటికిని చదువుచునే యున్నాఁడు. వేంకటసుబ్బరాయునికి భూములు లేకపోయినను అతఁ డిప్పుడు గోదావరిసర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరుగారి యాఫీసులో హెడ్‌క్లార్కుగా నుండి నెలకు రు 60 లు సంపాదించుకొనుచున్నాఁడు. మా విశాలాక్షి తెలుఁగుగ్రంథములు చదివినది. నేను కొంచెము కవిత్వమును జాచి కవిత్వము చెప్ప నేర్చినది. ఇప్పటికి గాన్యలక్ష్మి పరిణయాదులు 6 గ్రంథములు రచించినది. భారతకథ యంతయు "భారతకథామృత" మను పేర 3, 4 వేల పద్యములు గల గ్రంథము రచించినది. అది నా "[illegible]" పత్రికలోఁ బడుచున్నది. ఆమె పుట్టినమాఁడు సంగతములలో శుభకృతు నామసంవత్సరములో నాకు ద్వితీయపుత్రికాజననము కలిగెను. అప్పుత్రికకు సావిత్రి యను నామకరణము చేసితిని. ఆమెకు సంగీతము చెప్పించుచుంటిని. కొన్నికృతులు మొదలగునవి పాడఁగలదు. హార్మోనియము చక్కఁగా వాయింపఁ గలదు. మాపౌత్రిని రాజోలుతాలూకాలోని కన్నవరమునఁ గంటియున్న రావిపాటి గ్రామములో గడియాల నరసింహముగారికుమారుఁడు సుబ్రహ్మణ్యమున కిచ్చి యుభయకుటుంబములఖర్చులును నేనే భరించి విశాలాక్షివ్యవహారమువలెనే 3 వేలు ఖర్చుచేసి సాలంకృతకన్యాదానము చేసి వివాహము చేసితిని.

అంతట మరియొక్కటి పుట్టి పుట్టినవాఁడే పోయెను. వెనుకఁ గొన్నినాళ్ళకుఁ బ్రమాదీచసంవత్సర వైశాఖశుద్ధపంచమ్యాదివారమునఁ బుత్రసంతానవతిక రటిక లగ్నమందు —



ఇట్లు గ్రహసంపత్తి గలిగియున్నప్పుడు పుత్రోదయ మయ్యెను. నాకు మంచిదర్శన మిచ్చినవాఁడు గావున వానికి మనోదర్శనమూర్తి యని నామకరణము చేసితిని. ఆకాలమున నేను మిక్కిలి సంతోషముతో నుంటినని చెప్పకయే తెలియుచున్నది.

నాకు చేతాటవమందుఁ దీర్థయాత్రలు సేయించుటయందును జిన్నతనమునాఁడి యభిలాష కలదు. స్వభానుసంవత్సరమునఁ నా సహాధ్యాయినితోఁ గూడి శ్రీశైలయాత్ర చేసితిని. అది మొదలుకొని దక్షిణముతోఁ గ్షేత్రప్రత్యక్షస్థలము లన్నియుఁ జూచితిని. అందు, కాశి, గయ, ప్రయాగము, అయోధ్య, మథుర, గోకులము, కాళీఘట్టము, నాసికము, శ్రీజగన్నా

థము, శ్రీకూర్మము, సింహాచలము, దాక్షారామము, భీమారామము, క్షీరారామము, పాలగయా, పట్టణము, వేదాచలము, వేంకటాచలము, కంచి, శ్రీకాళహస్తీశ్వరము, చిదంబరము, చిరుమ్మూరి, కుంభకోణము, శ్రీరంగము, జంబుకేశ్వరము, మధుర, రామనాథము, రామేశ్వరము మొదలగునవి ముఖ్యములు. శ్రీశైలములో లింగాలఘట్టములో స్నానము చేయుచుండగా నా కొకవిగ్రహముయినలింగము దొరికినది. అది చెంబులో నుంచి స్నానముచేసి వచ్చునంతకు మరలం గానుపించలేదు. అప్పుడు నాకు మిక్కిలి విచారము గలిగినది. జగన్నాథమునకుం బోయియున్నప్పుడు ఇంద్రద్యుమ్నసరస్సులో స్నానము జేయుచుండగా నొకమహాత్మునిదర్శనమైనది. అతనికి 16సంవత్సరములవయస్సు గలవానివలెం గానుపించెను. సువర్ణవిగ్రహము. అతనిం జూచినది మొదలు కాని నా చిత్త మన్యాయత్త మైనది. వానియొద్దకుం బోయి మాటలాడితిని. వానితో నన్ను రమ్మని పిలిచినాడు. అడవిలో నింక మున్నది మనకు భోజనము పెట్టుదనని చెప్పెను. ఆమాటపై నాకు భయము పుట్టినది. అంత వాని విడిచి స్నానమునకుం బోయి తిరిగి చూడగా వాడంతర్ధానము నొందినాడు. నలుగడల వెదకితిని కనబడలేదు. ఈవృత్తాంతము లోకనాథపండాతోం జెప్పంగా వాడు నాకు నమస్కరించి మీరు ధన్యాత్ములు. ఆదర్శనమిచ్చిన పురుషుండు నరసింహలోపావనుం డను మహాముని. ఆమునకు 500సంవత్సరముల వయస్సు కలదు. పుణ్యము చేసినవారి కప్పు డప్పు డారూపముతోం గానుపింతును. అని చెప్పినాడు. అప్పుడు నే పడినపరితాపము చెప్ప శక్యము కాదు.

నాయుద్యోగము జమీందారీ పోయి మరల రాజమహేంద్రవరమునకుం జేరినపిమ్మట భారతాంధ్రీకరణము మరలం బ్రారంభించి దాని కెవ్వరిసాయము దొరకునో యని పిఠాపురము మొదలగుసంస్థానముల [illegible] దర్శించితిని. లాభము లేక పోయినది. భద్రాచలము పాల్వంచసంస్థానముల కధీశ్వరులైన శ్రీరాజా పార్థసారథిఅప్పారావు సవై అశ్వారావు బహద్దరువారు మాత్రము వేయి రూప్యము లొసంగిరి. అంతలో జగ్గయ్యపేటవాసులు పింగళి [illegible] శాస్త్రిగారు [illegible] వారితోం బోయి ముక్త్యాలరాజావారగు శ్రీరాజా వాసిరెడ్డి శ్రీచంద్రమౌళీశ్వర ప్రసాదబహద్దరు మన్నెసుల్తానువారి దర్శనము చేసి నావృత్తాంత మంతయుం జెప్పితిని. వా రానందించి అప్పుడు 116రూప్యములు వెలగల వస్త్రములు బహుమాన మిచ్చి గ్రంథాంతమునకు సంవత్సరమునకు 12నూర్లు రాబడికల భూమి యిత్తుమని వాగ్దత్తము చేసి, నాచే భారతము పూర్తి చేయించుటకు నిర్ణయించుకొని ప్రతిమాసమునకు 116—0—0చొప్పున మాసాశన మిచ్చుచుం గొన్ని సంవత్సరములు పోషించినారు. నా చిన్నకూతురి వివాహమునకుం గొంతధనమును విలువగలవస్త్రములను ఇప్పించినారు. అప్పుడప్పుడు చిన్న చిన్న పుస్తకములు వ్రాసి వారిపే రందు వ్రాసి ముద్రింపగా వానికి 116—0—0చొప్పున నాకిచ్చుచున్నారు. నా భారతము [illegible] లచ్చు వేయించినారు. నాయందు మిక్కిలి గౌరవముతో [illegible] సంవత్సరములు గడిపినారు. నా భారతము [illegible] నందించుచు రాజమహేంద్రవరము, బందరు, చెన్నపట్టణము మొదలగు పట్టణములలో సభలు జరిగినవి. రాజమహేంద్రవరముసభలో దివాన్‌బహద్దరు చిత్రపు వేంకటాచలముపంతులుగా రధ్యక్షపదము నొందియుండిరి. బందరులో చల్లపల్లి రాజాగారును, చెన్నపురిలోం గోమఠ్రాజు లక్ష్మణరావుగారును సభాధ్యక్షులు. అన్ని స్థలములయందును గౌరవమే జరిగినది గాని రాజమహేంద్రవరముసభలో నిడుదవోలు సుందరయ్యగారు ప్రతికూలముగా మాటలాడ వచ్చినారు. అధ్యక్షుండు వాని కాజ్ఞ యియ్యలేదు. చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు తన దేశమాతపత్రికలో నా భారతమును దిరస్కరించుచు రెండువ్యాసములు వ్రాసియున్నారు. వారివ్రాతలను ఖండించుచు శతావధాని [illegible] వేంకటశాస్త్రిగారి [illegible]

రాజమహేంద్రవరపురవాసులు పెద్దసభ చేసి గ్రంథములు ప్రకటించినారు. తిక్కనాదుల భారత ముండగా మరల భారతము రచించుట కూడ దని యొకఁ డప్పనియొకఁ డాపమని యొకఁ డనుచు నన్నుఁ దిరస్కరించినారు. పరిహసించినారు. వారే యిప్పుడు తమ పూర్వాభిప్రాయమును మార్చుకొన్నవారై నా భారతము నభినందించుచుఁ జెప్పుదురు పెక్కుచోటుల వ్రాసియున్నారు సంస్కృతములో నున్న సర్వ విషయములును నన్నయగారు భారతమున నేవి [illegible] వున స్త్రీపురుషు [illegible] వ్రాయవలెనని యని వ్రాయుచున్నారు. భారతరచనకుఁ బ్రారంభించినది మొదలుకొని నా [illegible] నవి. ఈ దినమునకు గ్రంథోపయోగము లగునట్లు 200 పద్యములు వ్రాయుచు [illegible] నైనను భారతమంతయు [illegible] వ్రాయఁ జాలకుంటిని 4, 5 భిన్నదేశప్రయాణములు సేకరించి యున్న [illegible], తీర్థయాత్రా [illegible] నము చేసికొనుచును, [illegible] భాగ్యవిచారము [illegible], నన్నయాదుల భారతము మాటుపడఁ గాలపరిణామము [illegible] మఱి యొకఁ డదిమాత్రమే ప్రసిద్ధి గాంచిన కవిత్రయము వారి భారతము జగత్ప్రసిద్ధమై యుండ నా భారతమును జూచువా రెవ్వఁ డనుభయమును నన్నుఁ గొంత విముఖునిఁ జేయుచు నాలస్యమునకుఁ గారణ మగుచుండును. ఇన్ని కారణము లున్నను నేను మాత్ర మిదివఱకుఁ బట్టినపట్టు విడువక భారతరచన కొనసాగించుచునే యున్నాఁడను. ఇప్పటికిఁ గొంచె మించుమించుగ స్త్రీపర్వముతోడను రచన మాత్రమైనది. [illegible] గ్రంథము [illegible], [illegible] కొనుటయు [illegible] క్రమముగ [illegible] చున్నవి.

ఇట్లుండఁగా ముక్త్యాలరాజాగారు నా భారతమును వినుచు నున్నారు. వారికి నా భారతకృతికిఁ బూర్వము [illegible] లేదు. నేను నా ప్రారంభకాలమందు నా గ్రంథప్రకాశనము [illegible] త్సరములో [illegible] పుత్రోదయ మగు నని [illegible] లో వాస చేసి గ్రంథము నా పేరఁ బ్రారంభించి నాఁడను. ప్రారంభించిన సంవత్సరములోనే శ్రీవారికి పుత్రోదయ మైనది. అది నా గ్రంథప్రభావ మని [illegible] యుండుటయు, ఇట్టి వారి గురువు గారు తమ మంత్రోపదేశప్రభావ మనియు, వారి పురోహితులు తమ జపప్రభావ మనియు, రాజావారును [illegible] దానధర్మా దిఫల మనియు, [illegible] చేసిన [illegible] మాహాత్మ్య మనియు, [illegible] ఆ పుత్రుఁ డ [illegible] బాల్యము [illegible] పుత్రోదయ మయినది [illegible] రాజా గారు [illegible] నిచ్చుట మానినారు. గ్రంథమందును [illegible] మానినారు. వారికి 22 గ్రామములు కలవు. [illegible] గ్రామములందును [illegible] ఆధారములు [illegible] పాలనము చేయుచుందురు. [illegible] కలవు. [illegible] గ్రామములలోఁ గంచెల యను గ్రామ [illegible] మయినది. అది [illegible] గ్రామము లతో సమాన మయినది. అందు నీటి మంచి [illegible] సాయము కలదు. అట నొక [illegible] కలదు. [illegible] 50 [illegible] కలవు. ఆ [illegible] రాజాగారికి సంవత్సరము నకు 10 వేలు నష్టము వచ్చుచున్నది. ఆధారములు రైతుల [illegible] 5 వేలు [illegible] రాగలదు. కావున దానివలన 15 వేలు నష్టము తేలుచున్నది. [illegible] (తిమ్మఁ [illegible]) కలదు. అందుపై 5, 6 అధికారులు కలరు. [illegible] కొందు రు. అందువలన [illegible] నష్టము కలుగుచున్న దని యూహింపఁబడి యున్నది. రాజా గారు తమ గ్రామములో నున్న యిండ్లలోఁ బ్ర వేశింప [illegible] చేసికొనిరి. తమవారి [illegible] ఇట్టివారు [illegible]

ములు కలవు. ఈవిషయమై నే నొక్కమారు వారితో నేకాంతముగ మాటలాడుచు విని నాన్ని దులం జెప్పితిని. మీజిరాయితీభూములు పదిగ్రామాల కిచ్చిన నొకలక్ష రూప్యములు వచ్చుటయే గాక నాలుగవ రెవెలుకిస్తును వచ్చు నని నా, వ్యవసాయము ప్రతిగ్రామమందును మానిపించి యొక్కడనో యొకటి రెండు స్థలములలో నుండునట్లు మనవి చేసితిని. దీనికి వారు పెడచెవియే పెట్టినారు. కుమారుడు పుట్టిన పిదపవారిబంధువులును గురువులును వేదాద్రిలో శ్రీ వారికిసంగతులు విన్నవించి వారు రు 116—0—0 లిచ్చు విషయములో గూర్చి గొప్పప్రస్తావించిరి. వారంత యిది విని యిప్పటికి కూరుకున్నారు. అంతలో నేను మున్నాలకు బోయివచ్చుచు ఈవృత్తాంతము విని రాజాగారితో మీకష్టసుఖములు నాకష్టసుఖములే కావున నావిషయమై యిరులు చెప్ప నక్కరలేదు. విన నక్కరగ లేదు. నాకు నెలకు 20రూపాయలు మాత్ర మిచ్చిన యెడల నా గ్రంథము వ్రాసెదను. మీయనిరర్థకవ్యయమును నిక్కొ తగ్గింపు డంటితిని. అట్లే యిట్లే వెరుగను మీ రేమియును నాలోచింప నక్కరలేదు మన జీవితకాలములో మీవిషయమై యట్టిన్యాయము జరుగదు కూడ దనియును నెంపుదల చేయించినారు గాని చెప్పినట్లు జరుగలేదు. 100, 200లచొప్పున నాకు నెలకు 50కి మాత్రమే సరిపెట్టి పొమ్ము కొంత కాలము పంపించినారు. భీష్మపర్వము ముగిసినది అచ్చు ప్రారంభింపుడని కోరితిని. అటులను చేయలేదు. అంతలో నాకుమారుడు పరలోకగతు డైనాడు. అప్పట్లో నైన నన్ను వారు కనిపెట్టలేదు. నాకింతో యూరకవలసి యుండిన నిమ్మడి యైన నిచ్చినారు కారు. అప్పుడు నేను "మీ కన్నిపాటులు విన్నవించిననుపేక్ష చేయుచున్నారు. నాగ్రంథము స్వీకరింతురా లేదా? మీరు స్వీకరింపకున్న మీ పేరు తీసి మతిరొకరిపేరు పెట్టవలసివచ్చును. మీప్రత్యుత్తరమునకై 15 దినములు వేచి యుండెదను" అని రిజిస్టరుటపాను పంపించితిని. దానిపై వారి ఆగ్రహము వచ్చి నాపై చర్య జరిపింపు మని యొకలు చేత నాకు బదులు వ్రాయించినారు. దానిపై నేను కొకకరపత్రము వ్రాసితిని. దానిపైవారు స్థిరముగా పత్రికలలో కొన్ని సంగతులు ప్రచురింపించినారు. ఇట్లు జరిగినను నేను మాత్రము వారిచిత్రము స్వార్థపరము పొందునో యని కొన్నిసంవత్సరములు వాంచితిని. వారికి నేను బాధాక్రాంతుడను కావలయు నని కోరికయున్నట్లు తెలిసినది. నేనాత్మగౌరవమును చంపుకొని యట్లు చేయుట కంగీకారము లేనివాడ నైతి విముఖుడ నైతి. సంగతి యెరుంగనివారు నాపై దోష మాపాదించుటను గని నే నిట్లు వ్రాయవలసినవాడ నైతిని. వారు నాకు మున్ను 4వేల రూప్యము లిచ్చిరి గాని నాభారతమును 1, 2 3 సంపుటములు 9వేలు విలువగలవి వారే స్వీకరించి ఫల మనుభవించుచున్నారు. అనుభవింతురు గాక.

నాకాలము దుష్టము దైవమువశ నాపై నను గ్రహము లేకపోయినది. నాకుమారుడు దుందుభిసంవత్సరజ్యేష్ఠశుద్ధతృతీయాసోమవారము ముదయము 4గంటలకు పరలోకము పొందెను. వాని తెలివితేటలు, వానిబుద్ధి, వానికేర్పు, వానివర్తనము, వానిచదువు, వానిరూపము నాచిత్తము నుత్తలం పెట్టుచున్నవి. వంశోద్ధారకుడైనయట్టి యేకపుత్రుడు పోయినపిమ్మట నేను జీవించి యుండుటం బట్టి భగవంతుడు నా మేలు కోరువాడు కాడనియే చెప్పనొప్పు. నే నిప్పుడు జీవచ్ఛవమునై యున్నాడను. వాని జాతకమును బట్టి వాడు 89సం॥రము లాయువుగలవాడు అగు నని యును గొప్ప విద్యావంతుడై జగత్ప్రఖ్యాతిని సంపాదించు నని యును జ్యోతిష్కులు చెప్పుటం జేసి వానిపై నే నెంతో ఆశ పెట్టుకొని యుండవలసినవాడ నైతిని. అదియే యిప్పుడు నన్ను దుఃఖసాగరమున నట్లు ముంచివేసినది. నాకిప్పుడు ప్రపంచము మునిగి పోయినట్లున్నది. సర్వదా వానిరూపము వానిచేష్టలే జ్ఞాపకమునకువచ్చి కన్నీరు మున్నీరై

పోయియుండును నా వేదాంతజ్ఞానము భగవద్గీతాపఠనము మొదలగునవి యిట కేమియుం బనిచేసినవి కావు. నా కిప్పుడు మరణమును బొందుటకంటె నితరాశలన్నియుం బోయినవి. ఈ విషయమై సుదర్శనోదంత మని చిన్నపుస్తకము వ్రాసి యందులో వెల్లడించితిని. దేహత్యాగముం గోరి దేశత్యాగము చేయ నెంచితిని. కాని నాభారతముపై మాత్రము నాకుఁ గొంచెము ఆశ బాధించినది. ప్రారంభించిన దీని నెట్లైయిన సమాప్తి నొందించిన బాగుండు నని సంకల్పము కలిగినది. నాకుమారుఁడు పోయినకాలములో నేను ధనలోపముచేతఁ గూడ బాధపడుచుండగా నాపరమమిత్రులు విజయవాడవాస్తవ్యులు బ్ర॥ రా॥ వడ్లమూడి లక్ష్మీనరసింహామూర్తిపంతులుగారు నన్నుఁ బరామర్శించి నాకుఁ గొంతధనమిచ్చి పోషించినారు. ఇప్పటికిని నాయందుఁ బరమదయతో నుండి నన్ను సర్వవిధములం గనిపెట్టుచున్నారు. నేను దుఃఖములో నుండగా రాజమహేంద్రవరమున నుండు అల్లక వీరభద్రకవిగారు ప్రతిదినము నుదయము మొదలుకొని రాత్రివఱకును నాయొద్దనుండి నన్నటునిటు త్రిప్పి నాకుఁ గొంతదుఃఖోపశమన మగునట్లు చేసినారు. నాకము కృష్ణరాయప్రభృతులు నాకవిత్వ మాదరించి నన్ను గౌరవించు మిత్రులు రాజమహేంద్రవరములోఁ గలరు. నాకడ విద్యార్థియై కవియై యష్టావధాన శతావధానములు చేయుచుఁ బ్రఖ్యాతిఁ గాంచుచున్న వేదుల సత్యనారాయణశాస్త్రి ప్రోత్సహించుటం జేసి రాజోలుతాలూకాలోని యప్పనపల్లి గ్రామవాసులు కుత్తియనూడి అల్లూరిక్షైనరు రాజాగారు నాకా కాలములో రు116—0—0లు పోష్టుద్వారా పంపి నన్నాదరించినారు. ఇప్పుడు నేను స్వగ్రామమునకే చేరను జేరి యసమర్థుఁడనై యున్నాఁడను.

ఇహసంబంధములయిన దుర్లభలోకిలందును నాకు విముఖత్వము కలిగినది. కాని నాభారతమునందు మాత్రము కొంచెము కోరిక గలదని మనవి చేసియున్నాఁడను. కదా! నాకుమారుఁడు పోయిన రెండుసంవత్సరములపాటు ఏప్రయత్నమును జేయకయుండియు సుమ్మలూరుగ్రామ వాస్తవ్యులు కవులును పండిత పాణంగ్రి సూర్యప్రకాశశర్మగారి ప్రోత్సాహంబున శ్రీరామమహాపాలకొల్లునకుఁ బోయి వైశ్యశిఖామణులగు కేతా సత్యనారాయణమూర్తిగారిని దొంతంశెట్టి నారాయణరావుగారిని దర్శించితిని. వారు నావృత్తాంత మంతయు సూర్యప్రకాశశర్మగారిచే విన్నవారై నాకప్పు డాఱునూటు పదియాఱురూప్యములను రెండువర్తకములలో వస్త్రములతో సమర్పించి నారచించినదానికిని నెలకొండు వేలరూప్యములను నిచ్చించి శ్రీకృష్ణభారత ముద్రణయించుటకు వాగ్దత్తము చేసి భీష్మద్రోణపర్వముల సంపుటము సత్యనారాయణమూర్తిగారిపేరను, కర్ణశల్యసౌప్తికపర్వములసంపుటము నారాయణరావుగారి పేరను ముద్రింపునట్లు ఏర్పాటు చేసికొని ప్రకృతమున నున్నూఱు వేయిరూప్యములు పెట్టి కాగితము తెప్పించి ముద్రాక్షరశాలవారికి కొంతధన మిచ్చినారు. భీష్మాదిపర్వములు ముద్రణమగుచున్నవి. నే నిప్పుడు మాతృకాపని చూచుచు తిన్నగ దాతాశ్రయమునకే కాలక్షేపము చేయుచున్నాను. భగవంతుని యనుగ్రహ మున్నచో శాంత్యాదిపర్వములు గూడ రచించుటకై యత్నించుచుండి సర్వభారము దైవముమీఁదనే యుంచి కీలాలకీటన్యాయము ననుసంధించి సంసారమందున్నానని విన్నవించుచున్నాను. నాయీ వ్రాఁతలను లోకమును దైవమే ప్రమాణముగా మనసుకే యొక్క పాపాత్తయి యెప్పుడోనుచున్నాను.

6—12—21 } ఇట్లు, [illegible]
రాజమహేంద్రవరము } శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి



కృతజ్ఞత

[కొప్పర్తి నారాయణమూర్తి, బి. ఏ; యల్. టి.]

(సాహితీ. మిత్ర)

లోకధర్మంబు గనుగొని లోనగుంది
సత్యమని నుడి చక్కని సరణిలేక
విభ్రమముచేత దూలము పెట్టివారి
రీతిగా భూమిపై సంచరింపు మంద
బోధకతతి ద్వైతమునందన దూరిపోల
నీదు మేలును మనువంగ జేరవచ్చు
స్నేహభావాను గుణ్యా దేశికవరేణ్య!
నాటినుండియు మదిగోరిక పోటరీలవ
స్వాంతసౌఖ్యంబు నార్జింప నాంత్రతోప
అనహింపబడి చింతల నగల దోచి
పుస్తకమే శరణ్యంబను బుద్ధి గ్రి
మనుదునుంటిని దేవుని మహిమ గాంచి
చింతల దొలంగిగాని ద్వైతచింతనమున
కష్టములు కష్టముల్గావు గాంచిమాడ
సరకుసేయామి నిగ్రహుస్థై సుమసిపోవు
చింతజేయంగోలదు మరి చెందు వృద్ధి,
కాన, భూవిలయంబో క నానరాయి
కాల చక్రము ద్రిప్పను కాలమిల్లు
ననుభవంబున నొదవును నాత్మశుద్ధి
నానబట్టిన రతివంశు బాయదోప!
చింతలను నోర్పు పొత్తింబు వింతదాలు
మానసముతు గావగ నసమానమద్ది
ఈరహస్యంబు నామదికెక్కినట్టు

నూరిపోసిన నీవందమేంకరొచ్చు?
లఘ్వలఘుభేదముల చేర, లాఘవముగ
గురు నలను బోలు గ్రంథముల నెరుగజేసి
గణములందలి సౌలభ్యమెంచ దెల్పి
నాటకముల గాఢ్య మర్మంబు మదికిదెప్పి
వృత్తముల గణించు సులభమౌ విధము దెల్పి
నాదు నపచారముల నెదుంగు శక్తి నిచ్చి
శిష్యుల పోయిగా బాడు రీతిజూపి
'శాస్త్రజీవయాత్రికత ధరమ్ము లేదు'
అంచు నుపదేశమును జేసి తన్న! నాకు,
సాహితీమంజ్రిపటిమచే జరుపుమంటి
కాలమును హాయిగా నీదు కరుణవలన!
స్వర్గమున పొక్కి నీకల్ బాడు వేళ
దూర్తులో సౌంపుసుముల గాలుచు వేళ
చిరుగాలి పాపల వైజమై బడయు వేళ
మంచికథలను గొన్ని కల్పించు వేళ
నిర్మలానంద రసమును వింది మునుగ
మనసు నిగుడు నీ ప్రేమహితము నాతనలోన?
నీదు సంస్మృతి గెరింప లేకపోవు
గాక నాకృషి; మానసక్షేత్రమున
పెల్లు విరిసిన భావముల్ వెల్లడించు
కావ్యరసపాన దీక్షితాంతము వహించ
స్నేహభావానుగుణ్య దేశికవరేణ్య!

రూపకసర్వస్వము

1 [భమిడిపాటి సూర్యనారాయణశాస్త్రిగారు]

2 [మహాభాష్యం సుబ్రహ్మణ్యశాస్త్రిగారు]

(గతసంచికానుబంధము)

నాటకసామగ్రి:—

పంచసంధులు ముఖం—ప్రతిముఖం—గర్భ:- సవిమర్శ:—ఉపసంహారములను సంధిపంచకముచే నల రారు దేశప్రయోజనాన్వితములగు కథల నొందించితో నూర్పటరేమ కాని ప్రయోజనము. అవంత బీజముల కాదికటు ముఖసంధి యనిరయు. ప్రయత్న

బిందుసంబంధమునకు ప్రతిముఖసంధియనియు, ప్రా
ప్త్యాశాపతాకములు సంబంధమునకు గర్భసంధి యని
యు, నియతాప్తి ప్రకరులు సంబంధమునకు విమర్శ
సంధియనియు, ఫలాగమకార్యసంబంధమునకు నిర్వ
హణ లేక యుపసంహృతి సంధియనియు చెప్పుదు
రు—నాటకములు వరుసనష్టాంగయుక్తములగు సంధి
పంచకముచే నొప్పుచుండును. వీని వలన నారు ప్ర
యోజనములు కలుగుచున్నవి. అవి యేమనగా
1 వివక్షితార్థప్రతిపాదనము 2 గోప్యార్థగోపనము
3 ప్రకాశ్యార్థప్రకాశనము 4 అభినయరాగవృద్ధి
5 చమత్కారిత్వము 6 [illegible] శస్తతా, ఇతి
వృత్తము సూచ్య—శ్రావ్య భేదముచే ద్వివిధము.
అందు సూచ్యము దృశ్య—శ్రావ్యభేదముచే రెండు
విధములు. సూచ్యమును సూచించు ప్రకారములు ఐదు
ములు. అవి 1 విష్కంభకము 2 చూలిక 3 ప్రవే
శకము 4 అంకావతారము 5 అంకాస్యములని.
వాని స్వరూప నిరూపణము చేయుచున్నారము.
జరిగిపోయినట్టియు, జరుగబోవునట్టియు, కథాంశము
ను మధ్యపాత్రముచే సంక్షేపముగ సూచించునది విష్కం
భము నాబడు. ఇదియు శుద్ధ—సంకీర్ణభేదములచే రెండు
విధములు—కేవల సంస్కృతపాత్రముకుద్ధము—సంస్కృత
ప్రాకృత పాత్రమిశ్రము సంకీర్ణము. తెరలోపలనుండి
కథాంశమును తెలియజేయుట చూలిక యనబడును
అంకము ముగియునపుడు దంకాంతమునందలి పాత్రముచే
నుత్తరాంక కథాసందర్భ సూచన మంకాస్యమన
బడును. భూత-భవిష్యత్కథాంశముల నీచపాత్రముల
మూలక మెఱుగబడును ప్రవేశకమనబడును. ప్రథమాం
కమునందు ప్రవేశకముండరాదు. పాత్రముచే బలికిం
పబడకుండ పూర్వాంక కథాంశ సందర్భమున పాత్రము
త్తరాంక కథాసందర్భము జరుగుట యంకావతారమని
చెప్పబడును. ఇట్లు సూచ్యార్థసూచనము గావించు
వృత్తాంతము లర్థోపక్షేపకముల ద్వారా ప్రదర్శింపవలెను.
అంకమనగా

శ్లో. ప్రత్యక్షనేతృచరితో—బిందువ్యాప్తిపుర
స్కృతః—అంకో నానాప్రకారార్థ—సంవిధాన రంగ
శ్రయః. నాయకుని చరిత్ర బిందువ్యాప్తులతో
గూడి వివిధరీతుల నర్థసంపాదనము గలిగి రంగమున
గ్రహింపబడునట్టిది అంకమనబడును. ఇంక నాటకము
ఖ్యము నటీసూత్రధారులచే గాని, సూత్రధార, మా
రిషులచే గాని, సూత్రధార విదూషకులచే గాని స్వకా
ర్యప్రస్తావముగ వస్తుసూచనతో సంభాషణమునకా
ముఖమని పేరు. ఆముఖము ప్రస్తావన, కథోద్ఘాత
ము—ప్రయోగాతిశయమని పర్యాయములు కలదిగ
నున్నది. నాందీస్వరూప నిరూపణమును దెలుపు
చున్నాడను.

శ్లో. ఆశీర్వచనసంయుక్తా—స్తుతిర్యస్మాత్ప్రయుజ్యతే
దేవద్విజనృపాదీనాం—తస్మాన్నాందీతి సంజ్ఞితా. వా
గాది రూపముల ప్రారంభశ్లోకమును నాందియం
దురు. ఆశీర్వచనముచే గాని స్తుతిచే గాని యుండును. [illegible]
[illegible] గాని [illegible] గాని పన్నెండు
గాని పదునెనిమిది గాని, యిరువదిరెండు గాని పద
ములతో గాని నాంది కూడియుండును. నాంద్యంత
మున సూత్రధారుడు ప్రవేశించి రంగప్రసాధనానంత
రమున కావ్యార్థసూచకములను [illegible] వగు
శ్లోకములచే భారతీవృత్తి నాశ్రయించి యొకయుడు
నొక ఋతువును వర్ణించును.

పాశ్చాత్యనాటకస్వరూపము

పాశ్చాత్యులు రూపకమునకు నొక ఘట్టముచే
వ్యాసముగ నెంచి పెంపొందించి యుండిరి. దానిని కొ
న్ని విశేషములుగ నిరూపించుటకంటె యధికము వారికి తెలి
యపడినదే చెప్పనొప్పును. కథను [illegible] పాత్రములు
[illegible] నాగరిక [illegible] వృద్ధి
తోడపాటు నవీనము మారుచుండును. కావున వారి
[illegible] గాని
విశ్లేషింప వలసియుండును. కావున నాటకరచయితలు
వారి లక్షణగ్రంథములు పండితులు [illegible]

అరిస్టాటిల్, లెస్సింగు, కార్లైలీ, డ్రైడను, మొదలగు పాశ్చాత్యలాక్షణికులు లక్షణగ్రంథములు వ్రాసి రూపకస్వరూప నిర్ణయాదుల నొసంగ నియమములను, ననుసూత్రములను నుండిరి. అనుటచే సర్వలక్షణలక్షితసమగ్ర నాటక ముండుటదుర్లభమని యిలక్షణానుసారముగ నాటకరచన గావించుట యసాధ్య కార్యమని యీపాశ్చాత్య విద్వాంసుల యాధారాభిప్రాయముగ నున్నది. ఏ స్థానముననైన పాశ్చాత్య నాటకకర్తల నిరంకుశత్వము మిగుల ప్రబలియున్నది కాని హైందవుల నాదినుండియు నాటకరచన నొక కళామాత్రముగ పరిగణింపక యదియొక సమగ్రశాస్త్రముగ నెంచి తత్సంబంధకసంధి, నియమాదుల నత్యంత పరిశోధనతోడను పరిశీలన తోడను సాధించియున్నారు. కావుననే రూపకరచన సర్వకాల సర్వావస్థలయందు దోషరహితమై సమగ్రమై యొప్పుచున్నది. బహు నియమబద్ధమై కవుల స్వతంత్రమునకు ప్రతిబంధహేతువగు కావ్యదృష్టికి గోచరించినను, నానియమములు సహజములు గాన నట్టి ప్రతిబంధకలేశమైనను గలుగక కాళిదాసాదివిద్వత్కవీంద్రులు తమ శాకుంతలాది నాటకరాజములను సర్వకాలముల యందును, సర్వదేశములయందును, నెల్లజనులకు హృదయానంద సంధాయకములగునట్లు సంపూర్ణరచనా వైదగ్ధ్యమును జూపఁగలిగిరి. హైందవుల నాటకరచన యొక్క సంపూర్ణశాస్త్రము గావున నందలి విధి నిషేధాదులు భారతీయగీర్వాణ నాటకరాజములకే వర్తించునవిగాక యెల్లదేశముల నెల్లవేళల నెల్లవాఙ్మయముల యందలి కావ్యనాటకరచనల కత్యంతాధారములుగ నున్నవని నొక్కి చెప్పవగును. గీర్వాణవాఙ్మయమునందీ విషయమున పెక్కు లక్షణగ్రంథములు వ్రాయబడియున్నవి. ఇన్నిగ్రంథము లితరవాఙ్మయములందు గానబడవు. కావుననే భారతీయుల సంస్కృతనాటకరచన మసాధారణమనియు నపూర్వమనియు రసభరితమనియు, ననుపమానమనియు వైదేశిక పండితాగ్రగణ్యులనేకు లేకగ్రీవముగ కొనియాడుచుండిరి.

హైందవులీ నాటకరచనమున నసాధారణ ప్రజ్ఞావిశేషమును గాంచ నేల? యను విషయమును విచారింతము. నాట్యాచార్యుడగు భరతమునీంద్రుడు తన నాట్యవిద్యాపరిణతికి కారణ మది దైవదత్తమగుటనే యని వాక్రుచ్చియుండెను. అదియట్లుండ భరతమునీంద్రుఁడు సమానగీర్వాణ పాండితీ ధురీణుఁడే గాక నాట్యవిద్య నొక శాస్త్రముగ నెంపొందించుటతో పరిపూర్ణ దానినొక కళగా నభివృద్ధిగావించెను. నాట్యశాస్త్రవిధుల ననేక పటు శిష్యులకు ఉపదేశించి నృత్యగీతాభినయాదులయందు విధివంతముగ శిక్షించి రాజసభలయందు నాటకప్రయోగము లనేకములు గావించి ప్రఖ్యాతిఁగాంచెను. ఇట్టి యన శాస్త్రవిజ్ఞానము నభ్యాసవశము గావించి నాట్యకళావైదుష్యమునభివృద్ధి గావించెను. ఆకాలమున నాట్యవిద్య శాస్త్రరూపముగను కళారూపముగను వెంపొందియుండెను. తరువాతి గీర్వాణపండితులు నాట్యకళాపారీణులగు నటులతో సంబంధమును దూరము గావించుకొని యుండుటచే తాము నాట్యరచనా శాస్త్రాభివృద్ధియందే తమ మనంబును సమగ్రముగ ప్రవేశపెట్టుటచే రచనాప్రావీణ్యము పొందగలవారై మహానాటకరాజములు నవరసాలంకార బంధురములుగ పెక్కులు రచించి ప్రఖ్యాతిఁబడసిరి. కాని నాట్యకళావృద్ధి క్షీణించినది. మరియు నక్కాలమున రంగప్రసాధన సామగ్రులు లభించుటగూడ దుర్ఘటమగుట గూడ నాట్యకళాభివృద్ధి కాటంకహేతువైనది.

ప్రకృతము రూపకరచనా శాస్త్రము బహు నియమాదులతో సంపూర్ణముగ నుండి యుండుటచే దాని నభివృద్ధి గావించు యత్నము లనవసరములుగ నుండెను. క్షీణదశగాంచియున్న గీర్వాణనాటక కళాభివృద్ధి కనుకూలమగు యత్నములఁజేసి తత్కళావృద్ధి ప్రయత్నముల నొనర్చుట యెంతయు నవసరముగ నున్నది. ముప్పదివత్సరములకు మున్నొకప్పు డాంధ్రదేశ నాయకమణి యగు విజయనగరసంస్థానాధిపులగు శ్రీ శ్రీ యానందగజపతి మహారాజావారు సకల

కళావిశారదులును రసజ్ఞులును గావున, తమయాస్థానమునందలి గీర్వాణభాషా కోవిదులును, సంగీత సాహిత్య విద్యావిశారదులును, నలంకారి కాగ్రేసరులును నగు కొందరు పండితులు నొక సంస్కృత నాటక సమాజమును నేర్పరచునట్లు ప్రోత్సహించి, ప్రముఖ కళకవనరముఖులుగ ప్రసాధన పంకరముల సంపర్చి కాళిదాస కృత నాటక ప్రతియాముల ప్రదర్శనముల గొప్పటిగావించిరి. కాని దైవయోగమున 'శ్రేయాంసి బహువిఘ్నాని' యను నార్యోక్తి ననుసరించి 'ముహూర్తములో బుట్టి పుష్పంగా మాడె' ననులోకోక్తికి తావలమై, యీ సంస్కృత నాటక సమాజ మొకటి రెండు ప్రదర్శనములకంటె నిర్వహించు కాలము సాగలేదు. అట్టిసమాజముల ధనికులును, జమీందారులును యోగ్య అభిమానించినచో నాటకకళ లభివృద్ధి గాంచి ప్రకాశింతయేని సందియముండనేరదు.

మదనగోపాలుడు

[తుర్లపాటి గోవర్ధనరావుగారు]

(సారస్వతసమాజము)

గీతములు.

ప్రాప్తవయస్కయైన కూతు-నింటిలోన
నవ నవానంద సంధాన-నైపుణగరి
గనలి నిరీక్షించి,-కరాంగుళీన
మనస్ఫూర్తిని, రాధనానంద-మగ్నయుంచి
వైయ్యారముగఁ జేసి, రతిఁగని-యంగజోప్త
దొంగకృష్ణుండవు మున్ను గా-నంగ నెంతు.
అంగనలు పది యారు వే-లంగ దానిక
జనమునఁ మితిలేనియాల జ-న్యవపు ప్రతిభ
గన్న శుభరాగ బంధుర్గ-కావ్యతనుర
తిసలుపంగ నెట్టిదగు? స-తీమనోజ!
మన్మథాకార! నీకు న-మ్మకమునఁ జేమి
కావలె? దలఁపుమయ్యా! జ-గంబు నెవ్వ
రేని నవ్వరా? మనుంచు జ-యించెనంచుఁ
జెప్ప మఱికింప లేదే?, ర-సిక శిఖామ
ణీ! యటులఁ గోపికలు ని-న్నెంచి పిలువ
నంగరా? లేక! జారు వి-ధంబు నీవు
వారలం జెందమానకనే?-వారసుంద
గుల లజ్జాగ వనితల-లో? పరభామి
నీయధర సుధాపానమ-నీకు జెల్లు
గాని!, వేడుకొందు దైవమొం-డేని నీకు
చేతలంగ జేసి, మాకుఁ గరు-ణింపుమయ్య!.
నీవ తన చాతుర మించి, యాల పి-తామహుండు
సారపడిత నంబు సిగ్గెలి,-పరతలోద
రీతిం దినుగంగ, గో-రస్త మో? కృష్ణ!
కామముం గల్పగా, శచీ-కాంతుఁ డేమి,
రోహిణీకాంతుఁడేమి, సు-రూపదంగు
లైన యావ్యకాంతల, నెన-యంగ నేద్ర!
నారుకూపెను నీతోడి-వారి కాని
బుగ్గలు చూపింపఁ, దిరిగి స-త్పథముబట్టు
కొని యశంబు గాంచిరిక; నీ-వివిధ చేష
వలు, నలచి వలపించు వా-పల్లవాక్షు
రిలను, మితి లేని యనురాగ-రక్తిచేత
ఇటుల నెంచితి మంచు నీ-వెంచవలదు
ఫరను గలదు గాదో కృష్ణ! నిం-దాస్తవంబు,
ధవము వలదయ్యా! భువిని యశో-ధనము గోరి,
జేరితిని గదయ్యా! నను ర-క్షించవయ్యా!
మన్మథయ్యను గన్నయ్యా!-మాధవయ్యా!

పారిజాతాపహరణ విమర్శనము

[ఆంధ్ర శేషగిరిరావుగారు]

(సారస్వతసమాజము)

క. లోకమునం గల కవులకు నీకవితపురీతి యబ్బునే? కూపనలు
శ్వేకములకు, నాకము నీ శీకరముల చెమ్మ! నంది సింగయతిమ్మా!

—చాటుధార.

ఉపోద్ఘాతము

ఆంధ్రప్రబంధ రాజములలోఁ బారిజాతాపహరణ మొక యమూల్యమణి. దీనియందలి చవి, చక్కదనము, జీవము—గలిగి ఆంధ్రభావాసకుల మిటారించి, పరిమళించు మృదుమధుర కవితావనివి తీఁగెజాతికొని కవికుంజరులు—'ముక్కుతిమ్మనార్యు ముద్దుపలుకు'—అను బిరుదమిడిరి. ఈరసవత్ప్రబంధరచయిత యగు నంది తిమ్మన 'భువనవిజయాఖ్య సంసద్భవన' మలంకరించిన అష్టదిగ్గజములలో నొక్క కగణ్య విద్వత్కవి కుంజరుఁడు.

కవియుదంతము

తిమ్మన ఆఱువేల నియోగిబ్రాహ్మణుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; కౌశికగోత్రుఁడు, నంది సింగనకును తిమ్మాంబకును తనయుఁడు. 'సకలవిద్యావివేకచతురుండ'గు మలయమారుత కవీంద్రునకు మేనల్లుఁడు. 'కృష్ణరాయకృతీశ కరుణాసమాలబ్ధ చతురంతయాన మహాగ్రహారసమ్మానయుతుఁడు' విద్యానగరమున ఆకాలము నందున్న 'శివాచార్య' పీఠాధిష్ఠితుల ముగ్గురిలో నొకఁడును, 'శివపరాధీనమతియు'నగు అఘోరశివాచార్యుని శిష్యుఁడు. విశేషించి 'శ్రీమదుమామహేశ్వర వరప్రసాద లబ్ధసారస్వతాభినంది'

నంది తిమ్మనకు ముక్కుతిమ్మన యని పేరునామము గల్గుటకుఁ గారణ మింతని దెలిపాటు ముప్పటగనే యున్నది. ఇందుఁగూర్చి ప్రాకృతజనులలోఁ దెలియఁ జోఁకయు లేని కత యొకటి వ్యాపించియున్నది. అది యేది యందురా?

శా. నానాసూన వితానవాసనల
నానందించు సారంగ మే
లా నన్నొల్ల దటంచు గంధఫలి
బల్కాకం దపంబంది యో
షా నాసాకృతిఁ బూని సర్వసుమ
నస్సౌరభ్య సంవాసియై
పూనెం బ్రేక్షణ మాలికా మధుక
రీ పుంజంబు పార్శ్వంబులన్.

—వసుచరిత్ర. అ. ౨. ప. ౪౨.

అను నాసికావర్ణన పద్యరాజ మీతని గంట మేటు రామరాజభూషణుఁడు దాని రామణీయకము నకలరి, వలచి వసుచరిత్రమునం దుటంకించుకొనెనఁట. విశ్వాస్యము కాదా? ముక్కు పొడువుగ నుండుటచే నీతని కీనామము కల్గెననుటయే నామతమున సమంజసము; సంభావ్యము.

కావ్యరచనాకారణము

రాజప్రేరణమే కావ్యకరణమునకుఁ బెక్కుచో సారస్వతమున విశేషకారణముగా నుండినది. వేమన వలెఁ గేవలజిహ్వాచాపల్యము దీర్చుకొనుటకునై, పోతరాజువలెఁ 'గైవల్యపదంబుఁ జేరుటకునై,' తిక్కనవలె 'నాంధ్రావళి మోదముం బొరయ' టకునై, గ్రంథము రచించిన వారు ఆంధ్రవాఙ్మయమునం దరిది. తిమ్మకవి ఈకావ్యము రచించుట జిహ్వాచాపల్యము దీర్చుకొనుటకుఁ గాదు; కైవల్యపదముఁ జేరుటకుఁ గాదు. నిజకవితా ప్రాగల్భ్య ప్రకటనార్థము కూడఁ గాదనుట అసమంజసమనఁ జెల్లదు. పారిజాతాపహరణ కావ్యకరణమునకు హేతువు రాజప్రేరణ మంతకు ముందే కాదు. ఏమందురా? రాజాజ్ఞ

రావించుట, గ్రంథము రచించి యిమ్మని కృతియియ్య ని కోరుట మొదలగు వాని కుదురైన సంగతి యుత్తరమి య్యె. దేవతాప్రార్థనమైన వెనువెంటనే కృతిపతి వంశావళిని వర్ణింప దొరకొన్నాఁడు. కావునచే, ప్రణయకోపకారణమును నిమిత్తములును విరసములును నైన తిరుమలదేవికిని రాయలకును సంధానము చేయు టయే యీ కృతి రచించుటకుఁ గల కారణమని నా నిర్ధారణ. తిరుమలదేవికి రాయలకు నను సంధానము చేయవలయునను కవి యుద్దేశము పారిజాతాపహ రణ ప్రథమాశ్వాసమున బలముగ సూచింపఁబడుచున్నది. ద్వితీయాశ్వాసము మొదలు అనవసర వర్ణనములు పెక్కు లు లేని కావ్యమును దిగజింపుకొనిన తిమ్మన యీయు ద్దేశమే ముఖ్యముగ నెంచి ప్రథమాశ్వాసమునం దును ఋత్వాదివర్ణనలు జొనిపి గ్రంథము పెంచియుం డఁడు. శ్రీకృష్ణునకు సత్యభామ సరసపుటల్కఁ దీర్చుమనుటయును కృష్ణదేవరాయలకు సాన్నిధ్యమైనంత త్వరలో వినిపింపవలయునను తపనచేఁ గాబోలు ఆశ్రితయే వర్ణనాంశములు కుదించి కథానువ్రసను అనాయాసము నకుఁ బరువెత్తించినట్లును, పురము మొదలగునవి వర్ణింపక ప్రారంభమునందే కథావతరణ మొనర్చి కవి తన యుద్దేశమును ఆ వ్యాపదేశముగఁ గాంభీర్యము చేయక రాయలకు వినుమన్నట్లుగ జేసినది. 'పేరలు కంజెందిన యట్టికాంతలఁచితవ్యాపారముల్ సేయ రే' అను అర్థాంతర న్యాసముచేఁ దన యభిమతము కృష్ణరాయలకు నివేదించి కవి లబ్ధమనోరథుఁడయ్యె ను. అట్లగుట, తిరుమలదేవికిని రాయలకును తిరిగి స్నేహము కల్పించుటయే ఏతత్కావ్యావతరణ హే తువని ధీయుక్తి చెప్పుచున్నాను.

అతిరహస్య స్థలమగు నంతఃపురమున జరిగిన ప్రణయకలహవృత్తాంతము తిరుమల తిమ్మకవి వెలి నూఁదుట పొసఁగని విషయమనుకొనఁ దగదు. తిమ్మన తిరుమలదేవి యరణపుకవి. అట్లగుట చనువు బలిమిని ఆమె తెల్పియుండవచ్చును. మఱియు తిమ్మ న వృద్ధుఁడగుట నామెకుఁ బిత్రసముఁడు. కావున నాతనితో నాప్తిసంగతి వచించుటకుఁ దిరుమల సందే హింప నవసరము లేదు. పలికారమ్మున నిట్టిగోప్య విషయములైన మనసు లెక్కిన మిత్రుల చెవినివేయుం ట లోకసహజము. కాన, ఇది పొసఁగనేరానికల విషయమే యనుటయందు సత్యాసత్య సంశయము నను కూడుట కవకాశము లేదు.

శైలి

పారిజాతాపహరణమందలి శైలి అత్యంతరస పూరము. తిమ్మన శైలి జాను తెనుఁగువంటిది. అందు పేద దు లేని కావ్యప్రథమాశ్వాసమున గార్ఘ్యపు ప్రతి పద్యము నోరూరక పఠనలోన. 'శిరీష కుసుమ పేశల సుధామయోక్తుల తిమ్మన కావి పెద్దన్న గారివి కావు.' ఏమందురో? మనుచరిత్రమందలి శైలి సం స్కృతజటిలము.

చ. వెలయక నీకొసఁగ్గనొక
విన్నప మిప్పుడు మెల్లఁ జూచిరా
నెలకొలు గట్టుకొన్న మతి
యొంద్దును బూఁగ్లను బట్టఁ బ్రాయపుం
జెలులకెవరును మీ సుకుము
సెప్పక చెప్పెదు సద్దియ్యా మా
కెటులఁ జెరఁచె మీ మహిమ
లీ యొయుంకుదు లేమి చెప్పుదుక్.

మనుచరిత్ర. అ. ౧, ప. ౭౩

పంటి అచ్చ తెనుఁగుపదములు పొందుకొని యుండు పద్యములు కవితామహాని కవనమున నూటి కొకటి కోటి కొకటి. కాని తిమ్మనకవిత్వమునఁ గా వలసినన్ని. నిదర్శనముగా నాలుగైదు పద్యము లుదా హరించెదను.

ఉ. చక్కనిదానవంచు వెల
జవ్వనిరంచు జగంబులోనఁ జే
కొన్న దానవంచు నిల
కొంతిమును నాకనాస్తు నీరంచుఁ దా
నిక్కుచు కల్పకీటకము గ
ణింపదు కాంతల నొల్లయుంతికుక్
ప్రక్కనియుండి నీవకను
నూఁచిన బోటుల విన్నవించదక్.

పారి. అ. ౧. ప. ౭౭.

౧. ఇన్నిదినంబులక్ పవలు
    లిందియలోఁ గడు గాదె౦బుసం
గన్ని నా నన్ను నన్నుఘుఁడు
    నిన్నుఁ బువ్వునంగ నడచి యా
కన్ను ఁ చడఁగి
    వాలు నగఁ చింతెత్తి చూడఁగా
నన్నుఁ నాయలులక
    హైమని ప్రాణములింక తీనాడే!
        పారి. ఆ. ప. ౯౭

౨. పాళ మరయాంచలంచి గొంక
    నార్గము నిన్నితో నవ్వటాడకో
నను వెతుంచిరో యాకటు
    వాయెను నిక్కము నన్ను కర్తైనో
వనల విరాళితాకి! పగ
    వాఁడవె వచ్చితులేల చూడవో
నెక్కని మిమ్మునైన నిపు నాఁ
    కర్రోఁకుండెన నిల్వ కేన్ని కేళి
        పారి. ఆ. ౧. ప. ౧౧౯.

౩. ఈ వసుగా బుఁ బ్రియాము
    లీవను నీకెంగ మున్నుమాట లే
లా నిను నమ్ముకుండిన ప
    లంటిగ నోడిన కన్గొనాడు నీ
యానమకొ నంం కెనకి
    గా ఆడి వెట్టిన నవ్వవాగలం
గాన నాలుంగుతే వనుల
    కాపరి భావజ మార్గకర్మములో.
        పారి. ఆ. ౧. ప. ౧౨౫.

౪. గట్టిన చేంతలంబు ఐవలు
    గల్లదనంబులు నీవు పట్టఁగాఁ
బుట్టిన పెండుతేని పలు
    వోకలమాయలు నీకు వెన్నతోఁ
జెట్టవా మెలఁగించు నాను
    బేలతనంబున నిన్ను నమ్మి నా
గుట్టును దేజము న్నిగులఁ
    గొల్పడిపోతిని నేమి సేయుదుకా.
        పారి. ఆ. ౧. ప. ౧౨౭.

ఈ పద్యములందు సంస్కృతపదములు పరక పాటుగ లక్ష్యమగును. అవియైనను వాక్యములో లేని మాకునాలపదములు గావు. నులకి తాంధ్రపదార్థ ములే బాంధవులా, ప్రతిభా ప్రాగల్భ్యములతోఁ బదముల నేర్చి చేర్చిన సొంపు సంతరించుకొని గొండకుతుల వడకయుఁ గుంటువడకయు నిర్భయము వజ్రవైలి గొప్పప్రథముగాకె సౌభాగ్యముగా సాగిపోవుచున్నది.

లలితశృంగారము

లలితశృంగారమునకుఁ గావ్యాత్మత్వము నిధానము. శృంగారము శృంగారహీనముగ వర్ణించినఁ గవ్వులలోఁ దిక్కుముఖ్యమేటి. అతని మార్గము మెట్టి జక్కన, అనంతామాత్యుఁడు మొదలగు కవిగాయ కులు శృంగారము సుకుమారముగ వర్ణించిరి ధన్యులైరి. పచ్చి శృంగారము ఆంధ్రమునందు గొని తెచ్చినవాఁ డు శృంగారశ్రీనాథుఁడు. అతని ఆయుఃపులలో వదు గుణకైదిక వనమల్లి పెద్దన్న దూష్యశృంగారమును పెంపొందించినాఁడు. తిమ్మన అట్లు గాక శృంగారమును సుకుమారముగ, ధృతిహీనముగ, లలితముగ వర్ణించి సరసులను వశముచేసినది. అందుకే ఆంధ్ర మొదలగు పచ్చి శృంగారమునకు నిరసనకు దిగినది. అట్టివి వివరింపఁబడినవో ముక్తసరిగ మూఁడు ముక్కలలో ముగించును. సాయంకాలవర్ణనము, అంధకారవర్ణనము, నక్షత్రవర్ణనము, చంద్రోదయాది వర్ణనము మొదలగునవి చదువరులకు విసుగు పుట్టునట్లుఁ బొడిగించి పెంచి వ్రాసిన కవియే శ్రీకృష్ణునిఁ గూర్చి శయ్యాగారంబున కనోదకేళిం దేలి నిద్రాముద్రిత నేత్రుఁడై శయనించెనని వాక్యముగఁ జెప్పి వైచినాఁడు. నాతనుం మురారి పై జయంతమున విడిచిన నాటి రాత్రి సత్యఁగూడి మనోభూరాజ్య సౌఖ్య నిద్రాపారీణత నుండువోఁ బ్రభాతం బయ్యెనని ఒక కప్పఁ దాటు వేసినాఁడు. మెలపుతో నేర్పుతో శృంగారరసపోషణ మొనర్చిన ఈ విద్వాంసుని రక్షణ ముకుంపో నా విషయమున జొచితీభంగము చేసెను. రుక్మిణీరమణితో నారదుఁడును.

మ. అళినీలాలక! నీవు నీపతి ర
హస్యక్రీడ వర్తింపు వే
ళ లతాంతాయుధ సంగరంబునకు
నుల్లాసంబు గల్పించు ను
జ్జ్వల దీపాంకురమై రతిశ్రమ త
నూసంజాత ధారాళ ఘ
ర్మలవంబుల్ దొలఁగింపఁగా సురటి
నై గంటిన్ నిరాఘాటతన్.

పారి. ఆ. ౧. ప. ౭౮.

అని ఆకిన వచనములు తిమ్మక అనౌచిత్యము నకుఁ జొప్పడినవి. పురాణదంపతుల సముఖమున నారదునివంటి లోకోత్తరపురుషుఁ డిట్టి చెప్పనెడ కక్కుమాటలు ప్రేలుట దూష్యము. శృంగారరస పోషణమునఁ దిమ్మన కాదరించిన లోపమిదియొక్కటే.

పాత్రగుణపోషణము

పాత్రగుణపోషణమునఁ దిక్కన యాంధ్రకవులకు దీపకప్రాయుఁడు. తిక్కన, సూరిపేరుమాత్రమే పాత్రగుణపరిపోషణమునం దందె వేసినచేతులు. తిమ్మకవి కూడఁ గొంత మించుమించుగ నంతవాఁడే. ఆంధ్రప్రబంధములలో ముందెన్నఁడైనఁ గానరాని సముచితపాత్రసంపోషణ పారిజాతాపహరణమున నాపాదశిరఃకంపము చేయవలసినట్లు నిర్వహింపఁబడినది. నారదుఁడు, సత్యభామ, శ్రీకృష్ణుఁడు ఈ ప్రబంధమునందుఁ బ్రధానపాత్రలు. కథాప్రారంభమునందే ముఖ్యపాత్రలతోఁ బాఠకులకు సన్నిహితము కల్పించుట గొప్ప కవి లక్షణము. కవి సాంప్రదాయముకూడ. కాబట్టియే ముక్కు తిమ్మనార్యుఁడు ప్రథమాశ్వాసముననే ప్రధానపాత్రలతో మనకుఁ బరిచయము కల్గించుచున్నాఁడు. ఈపాత్రల స్వభావపరిపోషణము కవి యెట్లు నిర్వహించెనో ప్రత్యేకించి భారతి (సంపుటము. ౧. సంచిక. ౧.) లో విపులవిమర్శన మొనరించియున్నాను. కనుకఁ బ్రకృతము చర్వితచర్వణ మగుట నిచ్చోఁ బ్రస్తావింప విరమించితిని.

మానవస్వభావ పరిశీలనము

మానవస్వభావమూహించి పరిశీలనముచేసి ప్రతిభలకు కవిరాట్టులు సమర్థులగుదురు. అట్టి పరిశీలనమున తిమ్మన గడితేరిన కవిరాజు. నారదుని కలహప్రియత్వము, సముచితకార్యనిర్వహణదక్షత, నరకాసురవధనాటి శ్రీకృష్ణచైతన్యములు, మాయాకల్పనాచాతురి, సుకుమారశృంగారగర్వసౌభాగ్యములుగల సత్యభామ రాజసము, అనూనాది గుణములు, సూక్ష్మబుద్ధితోఁ బరిశీలించి పరామర్శించి అసదృశకౌశలముతోఁ జిత్రించి ఆంధ్రప్రబంధకవులలోఁ బ్రజ్వలితమై వెలుఁగొందుచున్నాఁడు తిమ్మకవి.

ప్రథమాశ్వాసము

పారిజాతాపహరణ మనోహరకావ్యగర్భమున ప్రథమాశ్వాసమే రసకందాయమానము. ఇందలి పద్యములు జాత్యముక్తాఫలములు. రసాలఫలములు. ఇక్షుదండముఁ బోలె నింపెసలారి చవులూరుచు చిమ్ముచుండును. ఇందలి పంక్తుల తీయందనము చదువువారికి వినువారికి నింపుఁ జెంపు సంపాదించును. కోమలములు రసము చిల్కుపదములు—ముద్దుమాటకట్టు మురిపించుచుండు సులలితాంధ్రపదప్రయోగములు—నిగూఢములు నిత్యస్ఫుటములునగు మనోభావములు వెల్లడించు కవి పరిజ్ఞానపాటవములును—ఈ ప్రథమాశ్వాసము గుదిగుచ్చి నెట్టుకొని చూపట్టుచున్నవి. వేయేల? ఈ భాగమందలి కవిత్వసారస్యసౌశీల్యములు కవితాపితామహ రామరాజభూషణాదులకు సైత మబ్బినవి కావు.

మఱియొక విశేషము. సులభముగ తీర్చినట్లు పాత్రమైనది. ఈ యాశ్వాసమందలి పదములు పొందిక. ప్రతిపదమును గంభీరార్థప్రతిపాదకము కనుఁడు.

క. పూనుకొని మేలు కీడును
లోనయు విచారింప వారి లోకము మెచ్చన్
యీ నరకాసుని దమనుఁడు
దా నెఱుఁగఁడె? భోజకన్యకానాథుఁ గనవే?

పారి. ఆ. ౧. ప. ౫౧.

అని సత్య పేర్కొనుచున్నది. కృష్ణమూర్తిని గూర్చి 'నరకాసుర దమనుఁ'డనుటలో విశేషార్థ మిమిడి యున్నది. నరకాసురవధావసరమున సాత్యకుఁడాఁ జేసిన సాహాయ్యము స్మృతిపథమునకుఁ దెచ్చుచున్న దన్నమాట, సత్య ఇట్లే 'లతాంతాయుధు కన్న తండ్రి' యను పదము గూడ సాభిప్రాయ విశేష మిళితము.

శా. ఈ లలితాంగి చంద మిక
యింపొక చూచెదనంచు ధూర్త గో
పాలుఁడు......

ఇచ్చో ధూర్తగోపాల పదమెంతటి అర్థగాంభీర్యముఁ దాల్చుచున్నదో సరసులకుఁ దెల్లమే. ఇటులనే ఈ యాశ్వాసమునఁ బ్రతిపదమునకుఁ గొంతెంత విలువ.

స్వభావోక్తి వర్ణనమునకొక భాగము వినుఁడు. ఆ వర్ణనము మనస్తాపజనకముగ నుండి కవివిమల శేముషీ విశేషమును గుబాళించుచున్నది. శ్రీకృష్ణుఁడు సత్యభామ బాలయలుక తీర్చ అనునయించు ఘట్టమందలి స్వభావోక్తి, 'కవితా ప్రావీణ్య ఫణీశుఁ'డను రసజ్ఞుఁడును నగు రాయలు ఆలించి మెచ్చి ఎంతలరియుండునో?

లోకోక్తి సంఘటనా పాటవము తిమ్మన కబ్బంబులతో వచ్చిన విద్య. సమయానుగుణముగ జక్కని జాతీయములు లోకోక్తు లిమిడ్చి స్వభావోక్తిని వర్ణించు కవులలో నితని కితండే సాటి యనుట విశేషోక్తి గాదు. తిలకింపుఁడు.

క. అలరుం బోఁడులలోపల
గలరుం బోఁడుములు నీకు నగ్గలము సుమున్
దలఁపొ వాసెక రయుందుము
తలపూవుధరించి వికచతామరసాక్షీ!

పారి. ఆ. ౧. ప. ౬౪

క. పలుకెఱుఁగు ముల్లెమాటలు
కలహాము కల్యాణమని జగంబుల వెంటన్
మెలఁగెడు మాటికి సహజము
కలదని వారింపవలదె వల్లభుఁడతనిన్.

పారి. ఆ. ౧. ప. ౭౫.

'తలపూవు వాడక', 'ముల్లెమాటలు', 'కలహాము కల్యాణము' మొదలగు చక్కని జాతీయములను బ్రస్తావనావసరము గుర్తించి సొంపుగా వాడినది తిమ్మన కావ్యశోభకు వన్నెను వాసియుఁ దొడిగి తెచ్చెనే గాని ఘట్టుప్రభు కవులలో సాభ్యాసమునం దువలె స్థానమున అస్థానమున, సమయమున అసమయమున, లోకోక్తులను జాతీయములను ఉద్దేశపూర్వకముగ దూర్చి కావ్యమును చక్కగు పాడొనర్పలేదు.

కథానిర్వాహణము

కథానిర్వాహణమున తిమ్మకవి పింగళి సూరనకుఁ దీసికట్టైనను కవితాపితామహ రామరాజభూషణులకంటె మిన్న. ప్రథమప్రబంధముగాఁ బేరొందుచున్న మనుచరిత్రమునందు నైక్యము లేదు. వసుచరిత్రకు వస్తువే లేదనుట సత్యేతరము గాదు. కావ్యమున కనుగుణవస్తువు. అవస్తువునకుఁ దగిన విక్రమ పారిజాతాపహరణమున సిద్ధించినది. పూర్వునకుఁ దావియబ్బిన దన్నమాట. మఱియొక విశేషము ప్రథమాశ్వాసమందలి వస్తురచన నాటక సంవిధాన సిద్ధముగ నున్నది. పాత్రసన్నివేశము సంభాషణ దృశ్యకావ్య ధోరణిలో నున్నవి. ప్రభావతీప్రద్యుమ్నమున దృశ్యకావ్యసంప్రదాయములు సంఘటిల్లుటకుఁ బారిజాతాపహరణము నందు సూచనఁగ బాపట్టు నాటక సాంప్రదాయాదర్శమే యనుట సత్యసమీపము.

ఈ కవి కమలాసనుని కావ్యప్రపంచ కల్పనాచాతుర్య మపూర్వము. భాగవత దశమస్కంధములోని యేఁబదితొమ్మిదవ యధ్యాయమునందు మూఁడు శ్లోకములలో ఇతివృత్తముగ వర్ణింపఁబడిన కథాలతను పెంచితీసి, పెంచి పెంచి, మొలకలెత్తి, సుకుమారప్రబంధముగఁ గ్రొత్త వెల్వరించె.

ఇక కావ్యమందలి కథానిర్వాహణము కూడ నిర్దుష్టము నిశితమూన మనుటకు వీలుచాలదు. ప్రథమాశ్వాసమున సుత్తముగాఁ బొంకముగా నున్న కథాప్రవాహిక అంతటితో నంటి నడిచి, సన్నగిలి, చవిగొల్ప

కున్నది. సందర్భశుద్ధిలేని వర్ణనాంశములు పెచ్చు పెరుగుటచేఁ బ్రథమాశ్వాసమున నున్న రసనిష్యంద నము, ఉద్దీపితభావములు, ఉత్సాహము, మిగిలిన ఆశ్వాసములందుఁ గవి నిర్వహించుకొనలేక పోయెను. వస్తుగతవాకాలయిన మఱియొక లోపము గూడఁ గానుపించుచున్నది. పారిజాతాపహరణముతోఁ జెం దిన వర్ణనీయము గావలసిన కథ పుణ్యకవ్రతా చరణవర్ణనములో సంక్రమించినది. తిమ్మకవియందు వి శేషగౌరవము గలవారైనను కథాసంవిధానములో ని ది యొక గొప్పలోపమనుటకు జంకను. పుణ్యకవ్రతా చరణమున కింత ప్రశస్తి లేదు. ప్రయోజనము లేదు. గ్రంథము నవరసభరితముగాఁ జేయుటకై తెచ్చిపెట్టు కొన్న విషయము.

వర్ణనములు

పురవర్ణనము నవ ప్రబంధములకుఁ బద్ధతిసిద్ధ మైనది. తిమ్మన మాత్రము ఇట్టినాస్యమునకు లోఁబడి క పారిజాతాపహరణమున ద్వారవతీవర్ణనము చేయక తన స్వతంత్రత చాటినాఁడు. పురవర్ణనములు చదివి చదివి చెవులు కాయలు కాచిన, వినివిని చెవులు చీములుకట్టిన ఆంధ్రప్రబంధ పాఠకశ్రోతలకుఁ బారి జాతాపహరణము కొలఁది ఇబ్బరాని ఆత్మానందము సంపాదించును. మాతలి నోటఁబెట్టి ప్రభావతీప్రద్యు మ్నమున పురవర్ణనమునకు సూరన నవీనతైత్యము, నూతనవిన్యాసము కల్పించినట్లే తిమ్మన నొక సంద ర్భమున సూచనగఁ బురవర్ణనముఁ జేసి నవ్యతనాపా దించెనఁ జెల్లును.

చూడుఁడు—

ఉ. ఆరమణీలలామముల
నందఱఁ గూడి యదూద్వహుండు త
ద్ద్వారవతీపురోపవన
వాటికలం గృతకాద్రి సీమల
వ్వారిధి తీరకుంజ సద
నంబులఁ గేళిరింగిణీ కటి
కైరవిణీ సహోదరమణి
కల్పితపోషము లక్ష్యసించుమున్.

పారి. ఆ. ౧. ప. ౪౦.

అనుటలోఁ బరోపవనవాటికలు, అందలికృత కాద్రి సీమలు, మణిసౌధములు ప్రస్తావన వశమునఁ జమత్కారముగఁ జతురతతో నావిందించినాఁడు.

పురవర్ణనాదుల కెబ్బైన వెత్తిక కథాసంధ మున మాత్రమనుబాద స్వాతంత్ర్యముఁ జూపి కావ్యము నీటుపఱచిన కవిచంద్రుఁడే ద్వితీయాశ్వాసమునుట్టి అలంకారిక కవిత్వపుకొంపలో దిగఁబడి అనవసరవర్ణ నాంశములు దగిలించుకొని గ్రంథమును తడిపిమోపె డుచేసినాఁడు. ఈవర్ణనములు కథాకథావిస్తృతికి సాధనములు కావు. రసపోషకములా? అంతకుమున్నే కావు. అసంగతములకు నిట్టి వర్ణనములు తిలకిం చి నాకునచ్చెఁ దిమ్మనయందు గౌరవప్రపత్తులు గల పేతత్ప్రబంధ పాఠకులు చింతిలికమాపరు.

వీరరసము

ఖడ్గశక్త్యవతోదశాననుతిక్రమసాహసములు వీరర సమును వర్ణించినను, కృష్ణదేవరాయల వంటి వీరాగ్ర తారకుతోఁ జెలిమి గలిగి మెలఁగిన తిమ్మనకూడ వీరరసమును ఉత్తేజకరముగ వర్ణించియుండవలసినది. కాని వీరరసమందుఁ జప్పగానున్నది, నవ్వుకవలె అది తిమ్మన తప్పిదము గాదు గ్రంథగతమౌ నాటికే ఆరుఁ జవచూసు నోలిచిన మాయసి. ముకుందుఁడు సాత్త్విక శీలుఁడుఁ గాని ఉద్ధతుఁడు గాఁడు. ఉద్ధతి లేని వీరరసము పోషింపఁగలదా! విశేషించి తిమ్మన శైలికి లాలిత్యలావణ్యము లున్నవి గాని ఉద్రేకము ఉర వడిలేవు. శృంగారరసము చిలికి చిత్రించు శైలికి లా లిత్యలావణ్యములు ముఖ్యావసరములు. కావుననే పారిజాతాపహరణమున శృంగార రసప్రధానములగు ప్రథమద్వితీయాశ్వాసములు తేనెలొలుకఁ బోలుచు న్నవి. వీరరసము కావ్యశైలికి ఉద్వేగము ఊరడిం పించుకొని యుండవలెను. అపితేమంటే ఈప్ర బంధమందలి యుద్ధఘట్టములు రుచిరహితములుగఁ గొం చము తెట్టగిలి వెలఁబాఱుచున్నవి.

ఉపసంహారము

అర్థసంపద, భావవైచిత్ర్యము, రసపుష్టి, సందర్భశుద్ధి, వస్తుగతవ్యాఖ్యలు మొదలగు గుణసంప

ప్రాంతముల నెల్ల నేర్చి కూర్చి, తెలుఁగు పలుకుబడులకు [illegible]తోఁ గూర్చినను భోగ్యద్రవ్యముగా నొనర్చి ఆంధ్రప్రబంధ[illegible]లలోఁ దివ్యమైన విందు[illegible] నాఁడు. నేఁటి [illegible] దేశభాషలందుఁ దెలుఁగు [illegible] గా సుప్రసిద్ధ[illegible] [illegible] దివ్యనాట్య[illegible] [illegible]

ఆంధ్ర[illegible] భాగవతముఁ బ్రథమస్థానము బ్రభావతీ[illegible] [illegible] సౌందర్య[illegible] [illegible] స్థానము [illegible], వసుచరిత్ర, పారిజాతాపహరణములలో నెద్దానికి లభించు ననుట విమర్శకులు పరామర్శింపవలసిన విషయము. ఈసంశయమున నెంతయేని అవకాశము గలదు, భేదాభిప్రాయములకు. పారిజాతాపహరణమే ద్వితీయ స్థానమున కర్హమని నావాదము. పాఠకబుద్ధిలో విమర్శకుల స్థానము పారిజాతాపహరణము [illegible] [illegible] నాను వసుచరిత్రల మెడ [illegible] [illegible] జేసి ఆస్థానము [illegible] అంగీకరించి [illegible] గలదు అందులకుఁ గారణము లీవ్యాసమున నా [illegible] నివరించుచో యుంటిని.

కొండవాగు

[[illegible] నరసింహాచార్యులుగారు]

(సారస్వత సమాజము)

[illegible] సాహ్యాద్రి [illegible]
సంపదామానిండి [illegible]యోటినాళ్లవెంట
[illegible]నాదసంరంభమున
[illegible]
ప్రియమున [illegible] సంపూర్ణస్వేచ్ఛతోడ
సంచరింగుచుఁ [illegible] మొదగి
కొలఁకుల: దలలెత్తి నిలిచిన [illegible]
లాఁచముట్టుగఁ గూలఁగ నూపి [illegible]
[illegible] సద్యశ్శరసంపుసొంపుఁ గూర్చి
[illegible]
సంగతోద్గతి[illegible] సకలమయి
కలుషసంయుక్తమై కోపకలనఁ [illegible]
[illegible] పహ్యాద్రగహితగతిని
సాగి దూరాణభూపణల్ [illegible]
శివసమానులతోఁ గూడి [illegible]
మంచియేదియు చెడునేదొ గాంచలేక
గరిమఁ [illegible] లాఘవము నెంచి
తాల్మిఁ [illegible] శివపాద్ద [illegible]
[illegible] నాసరిలేరని పొంగిపొంగి
విక్రమమున పౌరవాంఛతో [illegible]
పార్థగాండీవనిర్ముక్తబాణసరణి
మాసను చోవఁగఁ బోవఁగ మందుపటుల
[illegible] మదిఁ గలఁగుఁదు [illegible]
మొదలుగాదిలేని గంభీరమూర్తి గమన
వేగమరికట్టి నిలుపఁగ [illegible]
శివనిజస్థితి గన్గొని [illegible]
అంతకోట్యంశమైన లేనిమునుఁ [illegible]
బాలకా నా తెరుపు[illegible] భాషమంచె.

"తెలుగుభాషసంరక్షణము"

[అల్లంరాజు సత్యనారాయణశాస్త్రిగారు]

సీ. జీవితేశులారా! గోసుధీమణులారా!
[illegible] గాంచిన [illegible]
యాలవాలమొకటి [illegible]
[illegible]
నరకగాముల నెల్ల [illegible]
[illegible]
[illegible] మానవుల్ ధర్మబోధనము
సంస్కృతభాషను [illegible]
[illegible]భాషలయందు [illegible]
[illegible]
[illegible]శాస్త్రములను [illegible]
[illegible] మన్న [illegible]
దేశభాషలనెప్డు దేశకార్యేయను
[illegible]
గానవిద్యను [illegible] మనష్యోత్తముల్
నరకగాములంచు [illegible]
గీ. బలికె [illegible] యుల్లాఁ [illegible]
యిట్లు వ్రాయుట కుద్దేశ మేమిగానొకో?
మీరు [illegible] నేను మిములఁ [illegible]
[illegible] మీచిత్తమునకు.

శుభమస్తు॥ విభవసంవత్సర చైత్రశుద్ధ ౧౦ సోమ వారం రావుఖననుభేది ధర్మం కౌశికగోత్ర శితాపతి శ్రీరఘువాయకులు శిలద్వారా వున్నవి

శ 1164

చాగి మన్మరాజు

బందరుజిల్లా యిలాకా నందిగామ తాలూకాలో చేరిన మం॥ అడ్విరావులపాడు వసతిగ్రామమును తూర్పువాగు వడమర జమ్మిచెట్టుదగ్గిర పాతివున్న నల్లరాతిమీదిశాసనము.

మన్మసాగిరాజులు ముప్పడ్లపాతి నాయుడు ధర్మము వెనుకను పెట్టిందిఅడ్డు॥

సూర్యుడు లింగము చంద్రుడు

స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౧౬౪ అగు నేటి శుభకృతుసంవత్సర వైశాఖశుద్ధ పంచమి గురువారంన రావులపాటిరామనాథశ్రీమహాదేవునికిపూర్వదత్తిఐన బ్రాహ్మణాది పాతినాయుడు కొండకంచి చెరువున వ్రత్తిముగ వెనడి పెడిచెం క్రయము కొని పెట్టినచేను నం౧ నిత్య అడ్డెడు బియ్యము పడిఅనరవుచ్చి మరుల శ్రీరామం పిచె గ్రామముకొన్నచేను కంద్రూరు చెరువు దక్షిణాన వవా పెదముప్పినాయుడు గాసవివ్యాదికానకు అడ్డెడు బియ్యముపడి వాన మొజ్జులవారి చేను మానుంగపాల చెరవున క్రయాదికొని పెట్టినచేను నం౧ సైమిత్తి ప్రాపిటిని యరమారదినిలంరేటెని అడ్డెడు తవ్వెడు బియ్యముమొత్యపోయల వడి సింగరాజు చోలిపెద్దిచాతను క్రయాదికొని పెట్టినచేను నం౭ కొర్నని కామినాయుడు మానెడు బియ్యము యోగ్యకరలవడి పెట్టిన చేను వగట్టి బోతినాయుడు మానెడు బియ్యముయో వీరల పడిని బ్రహ్మ్మపాటి దేవనపెద్దిపేరమకొండకంచి చెర్వు దక్షిణాన క్రయాది గాని పెట్టినచేను నం౩ మాదినప్పన మానెడు బియ్యముయో వీరాలను గొరకంటు కనను పెట్టినచేను నం౪ శివ్వు దేవర వైద్యులు అడ్డెడు బియ్యముయో ధవలపడిని బిల్లపాటి చెర్వున పెట్టినచేను నం౫ రామనాథ దేవరకు మల్లె కల్యాణంకము వమనకటి సాగిరాజులంగారు పెట్టినవ్రత్తి చేను నందిగామ చెరువున వుత్తరాన ఖ౧ పం౧౦ ముప్పవల వల్లె చెరువుముదు వెడిలి ఖ౧నలున చెర్వు తూర్పున అపాలావ వరా పెరెడిగ్రామకాండుహారి గడెపానాల అప్పినాతిను క్రయముగాని పెట్టిన వ్రత్తి బబ్బెళ్లపాటి చెరువు తూర్పున చేను వర అపడమట వగ.

స్వదత్తం పరదత్తం వా
యోహరేతి వసుంధరా।
షష్టిర్వర్ష సహస్రాణి
విష్టాయాం జాయతే క్రిమి॥

శ 1236

మిరుము శింగరాజుగారు

బందరుజిల్లా యిలాకా నందిగామతాలూకాలో చేరిన మం౹ పెద్దవరం గ్రామంలో గ్రామమధ్య శ్రీఆంజనేయస్వామివారిఆలయముకుదక్షిణంగాపాతి వున్న రాతిమీది శాసనము—

స్వస్తిశ్రీ శుభశకవర్షంబులు ౧౨౩౬ అగు నేటి ఆనందసంవత్సర ఆషాఢ బహుళ పంచమీ భౌమవారంనాడు రామనాథ శ్రీమహాదేవరకు పూర్వదత్తమయిన స్వక్షేత్రాలు పెద్దచెర్వు వెనక మరియు నల్లచెర్వువెనక పందుము చెండిలపాటి తోటను మిరుము శింగరాజుగారు అక్కడే యుద్ధము కుంటు చెలికలో పందుమాగుడి వెనక తోటకు కొండకంచి నాయనచేతను శ్రీపతి పెద్దింగారిచేతను పోచిన మంచింగారికి గంగరావి వెనుకలచేత క్రయలబ్ధమైన చేను పందుముఅముదంతోట ముప్పది సాకినంచింగారిచేత క్రయలబ్ధమైన అర్ధముచేను పెరశచేను రెండుపుట్లను పడమటను పెద్దమరణవారు నాదేవునికి పెట్టింది నామనబోయిడినాత కన్ని పెట్టింగారు తాలోచికసూర్యముపెట్టి రామనాథదేవుని గాసవికిగంగరాజు తప్పలోనను బందుముచేను॥

స్వదత్తం పరదత్తం వా
యోహరేతి వసుంధరా
షష్టిర్వర్ష సహస్రాణి
విష్టాయాం జాయతే క్రిమిః॥

శ 1190

దదలవిట్టయు

బందరుజిల్లాయిలాకా నందిగామ తాలూకా లోచేరిన మం॥ పెద్దవరంగ్రామానకు దక్షిణంగా చేగ్రిటిపల్లె గుడిమెట్టమార్గములో పాతియున్న రాతిమీదిశాసనము.

స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౧౯౦ అగునేటి ప్రభవసంవత్సర మాఘ బ౧౪ గురువారం నాటి మహాశివరాత్రియందు శ్రీమన్నిజస్వామియైన కాకతీయ్యరుద్రదేవమహారాజులకు అభివృద్ధిగాను సకలసేనాధిపతి రుద్రపట్టిసాహిణిగితనమునా మని పంపున దదలవిట్టయు పెట్టినవి పెనుగంచిప్రోలులోను ఎంబాదారియ పూరువకటి నీరభట్లకు పోగరాకొవాగుపెనకను కట్టించిన అచంద్రార్కస్థాయిగా నిచ్చినది॥ పంము మునకటి వగ౧౫ వకటి వీనికి కొలవేను.

శ్లో॥ స్వదత్తం పరదత్తం వా,
యోహరేతి వసుంధరా
షష్టివర్షసహస్రాణి,
విష్టాయాం జాయతే క్రిమిః॥

శకం—లేదు

మద్దెబోయుడు

బందరుజిల్లాయిలాకా నందిగామ తాలూకా లోచేరిన మం॥ పెద్దవరం గ్రామానకు పడమరగా వున్న శ్రీనీలకంఠస్వామివారి గుడికి దక్షిణంగా పాతియున్న రాతిమీది శాసనం॥ ఈరాయిపైనకొంత యిరిగిపోయినది—

ప్రజోత్పత్తినామసంవత్సర శ్రావణ బహుళ అష్టమి గురువారమున మద్దెబోయుడు శ్రీగోపినాథునికి అఖండదీపానకు విడిచిపెట్టిన మేకలు ౨౫ మంగళమహా శ్రీ శ్రీ శ్రీ శేయును.

శ 1190

సాహిణిదాది గన్నమనాయకులు

బందరుజిల్లాయిలాకా నందిగామతాలూకా లోచేరిన మ॥ గుడిమెట్టగ్రామానను ఉత్తరముగా సాగిపోతగాజు కాకతియ్య రుద్రమహారాజుకోటలో పలవున్న మశీదుకు తూర్పుగావయియున్న నిల్వుగా పాతిన రాయిమీదిశాసనం

స్వస్తి శుభశకవర్షంబులు-౧౧౯౦ అగునేటి విభవనామసంవత్సర మాఘ బ౧౪ నాటి శివరాత్రియందు కాకతియ్యరుద్రమహాదేవరాజుల గుడిమెట్ట సాహిణిదాది గన్నమనాయకులు గుడిమెట్టవిశ్వనాథశ్రీమహాదేవరకు మానిబల్యర్చనాలకై చెన్నప్రోలు నాల్గుమతులున్నూ కొంగర నాల్గుమతులున్నూ నవనపూరకాద్రు మతులున్నూ కాశికాక్షేత్రాఖాలు అచంద్రార్కస్థాయిగా యిచ్చిరి॥

స్వదత్తం పరదత్తం వా
యోహరేతి వసుంధరా
షష్టివర్షసహస్రాణి
విష్టాయాం జాయతే క్రిమిః॥

శకం—లేదు

పేరు-—లేదు

బందరుజిల్లాయిలాకా నందిగామతాలూకా లోచేరిన మ॥ గుడిమెట్టగ్రామానకు ఉత్తరముగా సాగిపోతరాజులు కాకతియ్యరుద్ర మహారాజు కోటలోపల మశీదుకు తూర్పుగావయియున్న నిల్వపాతియున్న రాతిమీదిశాసనము— ఈరాయిపయిన్ని కొంతవిరిగిపోయినది.

శ్రీరాఘ్రిపుత్రీ విరవాసుదేవో
ప్రమనాత్మ జాతా మిపదర్పద మాధః
శాలింమవాణి మిమషద్మగభ శా

శ్చంద్రమా రివాంభః ప్రాపతదోరభూపః॥

తాభ్యాం సోమశిఖిపతీ భూప్రసి
క్తసీ కేశవాభ్యాం
ప్రసూన్వా వాహిమగిరి సుతా శం
కరాభ్యాం కుమారః
యద్వద్భక్తి శ్రీగణపతిమహీశప్రసా
దాప్రమాజ్యలక్ష్మి
గోన్న గణపతిజ భ్రూవలయ ముఖాలం
భూపాలరాజానురూపః
సోయం సమాసాదిత రాజ్యలక్ష్మీ
ర్ణరాట్ప్రమాణాన్వి జదర్శహేతుః॥
ప్రజానాం రాజో భిగరాజశబ్దో
రాజన్వతీం గామకరోత్ సుగుప్తాం॥
శ్రీకృష్ణ వేణ్యా తటభూమిభాగే
శ్రీపాణభూపాః గుడిమెట్టనామ్ని।
విశ్వేశ్వరాఖ్యంశివ మాదిదేవం
సంస్థాప్య గామాపపురే స్వకీయే॥
రాజప్రాసాదవిలాస విభ్రమగృహై
సద్భోగభాగ్యై భూసంగతాః
శిల్పాద్యదు సమాజపూజ వర
శ్రీ సర్వాంగ సల్లక్షణా।
శస్యాభూమ్సపది ప్రతాపగుణ వి
జీ దేవీ సుప్రతాంచితా।
రాజాంబా బుధబంధు కల్పలతి
కా సంపూర్ణ చంద్రాననా।
ఇక్కడనుంచి రాయివిరిగి పోయినది.

శకం—లేదు

మారె బోయుడు

బందరుజిల్లా యిలాకా నందిగామతాలూకా లోచేరిన మం॥ గుడిమెట్ల గ్రామానకు వుత్తరముగా సాగి పోతరాజు కాకతియ్యరుద్రమహారాజు కోటలోపల వున్న మసీదుకు తూర్పువైపున నిల్వుగా పాతివున్న రాతిమీది శాసనము—పయిన కొంతరాయి యిరిగి పోయినది.

మారెబోయిన్ని బిడ్డ్యాం వ ౧౪ కూరలుకు బతి మిర్యాలకు। వి—౪ పెసరు సోలు నెయ్యి సోలు ఫోకలు ౩౦ ఆకులు ౬౦ కర్పూరగము నిత్య యెత్తు చిగ శ్రీ గ్రంథము నిత్యయూడు అవసరాలకు యెత్తు పల మెండు గంధమూలోని కస్తూరియెత్తు చిగ కూగల లోని పుష్ప నిత్య మడ్డిము ఇవ్వెండు.

శ 1236

కనముల కన్నమనాయుడు

బందరుజిల్లా యిలాకా నందిగామతాలూకా లోచేరిన మం॥ గుడిమెట్ల గ్రామానకు వుత్తరముగా సాగి పోతరాజు కాకతియ్యరుద్రమహారాజు కోట లోపల వున్న మసీదుకు తూర్పువైపున నిల్వుగా పాతివున్న రాతిమీది శాసనము-

స్వస్తి శుభశకవరుషాంబులు ౧౨౩౬ అగు నేటి ఆనందసంవత్సరమాఘబ ౧౪ సోమవారం నాటి శివరాత్రి పుణ్యకాలమున వప్రుడు కనముల కన్నమనా యుడు తన తల్లిదండ్రులకు ధర్మార్థముగాను విశ్వే శ్వర శ్రీమహాదేవునికి మాన్యాన్నపు అవసరాన నిత్య తూమెండుబట్టి పడిపుపానగానకు ప్రగడమల్ల మల్లప రాజుగారి చానిను హనుమంతపల్లిని కాతికవైశా ఖాలు గానుగలు రెండు వీరవాకన నిడుంగటె అంబా పురాన వెలిపొలము ఖ ౧ కాలోచితమూల్యముపెట్టి క్రయముగొని ఆచంద్రార్కస్థాయిగా ధారాపూర్వక ముగా సమర్పించెను॥

స్వదత్తా పరదత్తంవా
యోహరేతి వసుంధరా।
షష్టిర్వర్ష సహస్రాణి
విష్టాయాం జాయతే క్రిమిః॥

శ 1217

రోహిణీదాది సోమయ

బందరుజిల్లా యిలాకా నందిగామతాలూకా లో చేరిన ము॥ గుడిమెట్ల గ్రామానకు ఉత్తరంగా సాగిపోతరాజు కాకతియ్యరుద్రమహారాజు కోటలో పల వున్న మశీదుకు తూర్పుగా పాతివున్న రాతికి తూర్పుగా అడ్డంగా పడివున్న రాతిమీదశాసనము.

స్వస్తి శ్రీశుభశకవర్షంబులు ౧౨౧౭ అగునేటి శ్రావణశుద్ధ ౧౫ మంగళవారం నాటి రాత్రి సోమగ్రహణపుణ్యకాలమందును శ్రీమతు రుద్రయదేవమహారాజులసకల సేనాధిపతి రోహిణీదాదిసోమయ సాహిణీశెట్టి పెద్దయ సాహిణింగారియున్న గుడిమెట్ట స్వయంభూనాథ శ్రీమహాదేవర కున్ను అఖండదీపానకు మడ్డిర చెరువు వెనక భూమి ఖ౧ వెగె అశ్వయుజ వైశాఖాలు నల్లసుధారాపూర్వకముఅయి చేసియిచ్చెను. సాహిణింగారు మడ్డెచెర్వు వెనక భూమి ఖ౧ వెగె అన్న సానెమ్మ కొండకంది చెర్వు వెనక భూమి ఖ౧ వెగె కార్తీక వైశాఖాలు చెల్ల ఆచంద్రార్కస్థాయిగా యిచ్చెను.

స్వదత్తం పరదత్తం వా
యో హరేతి వసుంధరా।
షష్టిర్వర్ష సహస్రాణి
విష్టాయాం జాయతే క్రిమిః॥

శకం — లేదు

శ్రీనాథుడు

బందరుజిల్లా యిలాకా నందిగామతాలూకా లో చేరిన ము॥ గుడిమెట్ల గ్రామానికి ఉత్తరంగా సాగిపోతరాజు కాకతియ్యరుద్రమహారాజు కోటలోపలవున్న మశీదుకు తూర్పుగా పాతివున్న రాతికి తూర్పుగా అడ్డంగా పడివున్న రాతిమీది శాసనము—

పద్యాన్ని కొంతభాగం చెరిగిపోయినది—
స్వస్తిశ్రీమేన ప్రచలితజపు
సర్వస్వబంధువిభూపాలోలానాంధ్రే।
శిలాస్త్రైః సకలజనమవార్ణ సార్థ
హారంతి హర్షరమ్యాః।
వృత్తావ్రతంతం త్యాగిరాజధీర ధర
కరనిద్వార రామా సుశేషా।
నానాగాన ప్రవీణా గోభన
సుపిరపాంగ్యరత్న ఽ ఉజస్తాః॥
శ్రీమాన్ ప్రవర్ణ ... జో ... సుకవి
శ్రీనాథనామాఖ్యముగా।
గౌరీశాంఘ్రి సరోజయుగ్మ మధురి
ద్విశ్వేశ్వరసాధనాత్,
గోత్రభోధ్యో గణికాగణాగ విలస
ద్వావశ్య ప్రవీణాయాసో।
నతార్ణక్త్ర్యమతస్తాయ శిల్పి నిచ
యా రాహార్వి నురేశ్వోళివాః॥
గ్రామేతు కాంద్రమారి నిజాభిధానే
ధర్మాయ పిత్రోసదాందుతాసాక్షిః॥
(ఇక్కడనుంచి రాయి యిరిగిపోయినది)

శ 1528

అప్పిలిరెడ్డి

బందరుజిల్లాయిలాకా నందిగామతాలూకా లో చేరిన జయంతిపురం గ్రామానకు ఉత్తరం పాటిమీద శ్రీఆంజనేయస్వామివారి యెదట పాతివున్న నాగరాయిధ్వజస్తంభంమీది శాసనము

శ్రీసీతారామాయనమః॥ శ్రీలక్ష్మీనృసింహాయ నమః॥ స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శక వర్షంబులు ౧౫౨౮ అగునేటి ప్లవంగనామసంవత్సర శ్రావణశుద్ధ ౫ శనివారంనాడు కొంపల్లి పెదతిమ్మారెడ్డి కొమారుడు అప్పిలిరెడ్డి తన పినతండ్రి పెదతిమ్మ పినతిమ్మారెడ్డింగారి అనుజ్ఞను ఆచంద్రార్కస్థాయిగా గరుడస్తంభం ప్రతిష్టించెను. శ్రీముఖనామ సంవత్సర శ్రావణ ౯౧౩ ఆదివారం [illegible] హనుమంతుప్రతిష్ఠాదిక ఆంజనేయుల ప్రతిష్ఠించెను॥ వెంకన్న చేసినాడు

యీసరదార్లు హామిజాబులుచేస్తూ రేపోయెల్లుండో కత్తు
లు తేకేలు మళ్ళీ రాజుగారి వద్దకు వచ్చి మాజీతా
లు యివ్వవలెనని రాజుగారికింద సైన్యాలు తీసుకొని
కూర్చుండేవారు. రాజుగారున్నూ యిదిసమయంకాదని
వూరుకొనేవారు. యిదిగాక వీరిక్కూడా విచారించిన ఆలో
చన యేమంటే యిద్దరు రాజులను ఖైదుచేసి రా
జ్యాంతమస్వాధీనం చేసుకోవలెనని వారు విచారించు
కున్నారు. ఆమాటలు బ్రాహ్మణ్ణిచ్చన్నగారిక్కూడా తె
లసి సీతారామరాజుగారిక్కూడా తెలుపుదురు చేసినట్టు
సీతారామరాజుగారు ఆలోచనచేసి యీసరదార్లకు
జీతాలు యిప్పిస్తూవున్నామని కళ్ళికోటలోకి పిలి
పించి జీతాలు నిబద్ధిగా యిచ్చేలాగువకే రూపాయ
లసంచులు తెప్పించి అక్కడవుంచి పిలుపించేవరకు
యీసరదార్లు తమమిజాబులు యీవత్తూ చూపుచూ
వచ్చి కూర్చున్నంతలో అంతకుముందుగానే అణుపు
వుంచి బందోబస్తు చేసివున్నాడు గనుక వీండ్లువచ్చి
కూర్చుండగానే సంజ్ఞచేసిదాకేవరకు రాజుగారు
అవలదాటిపోగానే యిక్కడ యీసరదార్లనిద్దరిని
తలలు కొట్టివేసినారు. తదనంతరం వకసరదారు బస
లోవుండి యీసమాచారంవిని ప్రాణాలు తప్పించు
కుందామని పారిపోతూవుండగా రాజుగారి తాలూ
కువారు కోటబురుజులమీద ఫిరంగీలు యెత్తికొట్టి
నప్పు ప్రాణాలు తప్పించుకొని ముగ్గురుసామాను
తీసుకుపోతూయుండగా పోనియ్యక ఫిరంగీలుదాగు
చేసి కొట్టేటప్పటికి సామానుయావత్తూ పారవేసి
తగ్గతీసుకోడాన్కి ఖ్యానపానంలేక పరారీమూపినా
డు. అంతట రాజుగారి తా॥ మనుష్యులువచ్చి చూచే
సరికి రెండులక్షలరూపాయల సామానువుండగను
క తీస్కుపోయి రాజుగార్కి వప్పగించేవర్కు తోశఖా
నా దాఖలుచేసుకొని యిక్కడికి, నాపీసబడిచింది.
అని విన్నవించగా కొన్నిదినములు కళ్ళికోటలోవుండి
అక్కడనుంచి విజయనగరం కోటలో ప్రవేశించి
అంతట కాశీపతిరాజుగారి శృంగవరపు కోటమీదకి
దండయెత్తి, మోహించినిరకు వారు లోంగు
పాటులో కోటంతన్ను సకలప్రయత్నాలుచేసి కోట
స్వాధీనంపట్టుకొని రాజ్యంస్వాధీనం తెచ్చుకున్నారు,
గనుక వారు కాశీపురం ప్రవేశించి షికారీచేస్తూవచ్చి
నారు. యీ కాశీపతిరాజుగారిక్కీ ముగ్గురుకొమాళ్ళు
వారిపేళ్లు వీరభద్రరాజు; వీరముకుందరాజు; రా
జభూపాలరాజు, యీముగ్గురికొమాళ్లతోటి వుండ
గా యింతలో కాశీపతిరాజువుండగానే పెద్దకుమా
రుడైన వీరభద్రరాజున్నుపోయినారు. అంతట కాశీ
పతిరాజుక్కి బలాత్కరించి సీతారామరాజుగారితోటి
పాలనమును లాగాయుచేసి ఆయనయున్నూ గతించి
నారు. ఆ॥ వీరముకుంద రాజున్ను వీరిక్కీ జేయదగ్గు
లోరిక బహు యుద్ధంచేస్తూయుండగా నఖ సమ
యమందు సీతారామరాజుగారిక్కి దయవచ్చి వీరికి జీ
తం వదలినారు. జమాబందీవిస్తరించి కట్టేవంగున్న తా
లూకాలోవారికి, మామగత్తి మాత్రం గతిచేది. కొని
గాని ఘుజాజాగాని చేసేటంగుక్కు ద్రవ్యం మిగిలేది
కాదు. తా॥ సీతారామరాజుగారు మాడుగుల లింగభూ
పతిగారిమీదికి లక్కరుకూర్చి ప్రయత్నం చేస్తూ
యుండగా యీవర్తమానం విని అనాకపల్లి జమీం
దారుడైన పాయకరాయనింగారిని కిస్సుకొని మా
డుగులమీదికి వస్తే అనాకపిల్లివారున్ను అనాకపల్లి
మీదికి రాజువస్తే మాడుగులవారున్ను సహాయంరావ
లసినదని ఖరారులుచేసుకొని జాగ్రతగావుండిరి. గ
నుక యీమాటలు సీతారామరాజుగారి చెవికి
వెళ్లి తెలిసి అనాకపల్లి మాడుగుల సంధున్న కోట కొ
ట్టించి మాడుగులవారు అనాకపల్లికిన్ని అనాకపల్లివా
రు మాడుగులకున్నూ రాకుండా కోటలో రాయన
ముందుకుండు పుష్టిచేసి మాడుగుల మీదకు దండు
యెత్తి మీదుబడీ, సాగివారాయణగారిని మళ్లు
వెంకటరాజుగారు కుమందానుగారినిన్ని పంపించేవ
రకు వీరు సైన్యయుక్తంగాపోయి మాడుగులకోట
కొట్టి స్వాధీనంచేసుకొని అనుకొలలు వుండేవరకు
పూసపాటివారిఫౌంజు చలివ్యారాలచేతను వెయ్యిం
టక్కు లాయిలో దెబ్బలు తగిలిన వెయ్యింటిక్కు
పెట్టుకు రెండుకేలు తప్పింది లయమయిపోయినది.
మాడుగు లింగభూపతిగారి తాలూకు తాటువరాజా

గారి తాః వెయిచుండిపోతే వీరిలో యిన్నాటిక్కి పొయ్యేవారు. యెందునిమిత్తం అంటే "మాడ్గుల పిన్న మా బిడ్డగన్కు వున్నుకుంటే జన్మంవున్నంత కాలమున్నా చలిజ్వరాలు వదలవు" అనేటవన్నులకు మాత్రం అక్కడనే జన్మించి అక్కడనే పెరిగినందున్నా అప్పుడప్పుడు అభ్యాసంగన్కు చలిజ్వరాలు వేరేవారిక్కి లేవు. యీది గాక మన్యగాండ్ల తాలీకు సరదార్లు స్వామిద్రోహోన్కి దుఃఖితుల్కి దండుదిగి వున్న స్థలమందు చెరువువున్నా యేమున్నా కొండమీదనుంచి, జ్వరాం చెక్కి తెచ్చి ఆజలంలో కల్పుతారు. పానం చేస్తే పావకంవలె వుంటుంది. పుచ్చుకున్న కొద్దీ చలిజ్వరాలు కడుపుకట్టు, యిట్లా వ్యాధులు కన్పించును గన్కు యివతలిక్కి లేచివస్తారు. ఇట్లావుండగా లింగభూపతిగారు మాడ్గులనుంచి పాంద్రెంకి దుర్గంమీద ప్రవేశించి అక్కడనుంచి గోదావరీమార్గంగా వచ్చి దేశం కొల్లబెట్టుకొని పోతూవుండేవారు. యీరీతిన కొన్నిదినములు జరిగిన తరువాతను లింగభూపతి గారిదివాను విద్యాధర జోగిరాజును, యింటిలో శీతారామరాజుగారు మంఫిటీ దొరలను మద్దత్తు తీసుకునిపోయి వారిచేతను కొన్నిమాటలు జర్గించి యితణ్ని పట్టుకోవలెనని విచారించేవన్కు విద్యాధర జోగిరాజుగారిక్కి యీమర్మం తెలిసి యిద్దరుదొరలను పొడిచి దేరాయివతలిక్కివచ్చి అక్కడనుంచి కొండపట్టు పారిపోయి మరిమూడుదుర్ఘాములక్కి పాంద్రెంకిపోయి లింగభూపతిగార్ని కలసుకుని మీరు యిద్దరున్నూ గోదావరీతీరమందు తమ్మబంధువులువుండగా వారి యింటిక్కిపోయి లింగభూపతి పరలోకగతుడైనాడు. గనుక ఆదేశంయావత్తూ పూసపాటివారు ఆక్రమించుకొని కొండలమీదను తమ తాలూకా సిబ్బందీని ఠాణాలు వుంచుకొని దస్తు చేస్తున్నారు. యీ లింగభూపతి బహు ధర్మాత్ముండు. యిటువంటిరాజు ఆతాలూకాలో పుట్టలేదు. మాడ్గులతాలూకాలో బ్రాహ్మణమాన్యాలు వసతిగా జరిగినట్టు మరివకు చోట లేదు. యీ తాలూకాలో అదిని కొన్నిగ్రామాదులు తన్నుక్రింద పుచ్చుకొని సర్దారుకింద కల్పుకున్నారు.

తదనంతరం గొలుగొండమన్యం మీదకు లడాయిక్కి పోవడానిక్కి బంజాబాదీనివణాయించి తను మీరుబక్షీ అయిన సాగి నారాయణరాజును మరికొంత రాణువనున్నూ అంపించేటప్పటిక్కి పీను పోయి మోహరించి లడాయిచేసేవన్కు పూసపాటి వారితాలూకు అనేకమంది రాణువ గతిమాలినది వుద్కపానంవల్లను చలిజ్వరాలు కనుపించి కడుపు కట్టుకూడా కనుపించి అనేకమంది యీరీతిన నశించిపోయినారు. గన్కు శీతారామరాజుగారు యీ మొక్క అవస్థను పోవలేక కొండభూములు వదలి పల్లపుతాలూకా బయలువున్న పూర్వమాత్రం మామిలియ్యతు చేసుకొని దస్తుచేసుకొని పొయ్యేవారు. కొండతాలూకాలు మల్లుభూపతిగారు దస్తు చేసుకు పొయ్యేవారు. యిట్లా అనేకదినములు జరిగినతరువాత సీతారామరాజు పూసపాటి రామచంద్రరాజు అనే సరదారుణ్ని పంపించి చతుర్విధోపాయములు చేసి యేవిధంచేతనయినా అతణ్ని ఖామీచేసి దేశం ఆక్రమించుమని సెలవు యిచ్చి పంపించేటప్పటిక్కి శీతారామరాజుగారు తనకు దైవస్వరూపులని వారిమాట చెల్లించేనిమిత్యార్థం రామచంద్రరాజుగారు సైన్యసమేతముగా గొలుగొండకువచ్చి మల్లుభూపతిగారిని సమాధానానిక్కి పిలిపించినట్టుగా కపటించి తమ తాలూకు రాణువవారికి తయారు చేసి మల్లుభూపతి యివతలిక్కి వచ్చినంతలో తలకొట్టుమని సెలవుయిచ్చి లోపలవున్నట్టు మాట్లాడుతూ వుండి యీవలవచ్చి షారాసిపాయితోను మల్లుభూపతిన్నూ లేస్తే లేవవద్దని చెప్పుమని జాగ్రత చేసి, బయలుభూమికి వచ్చినట్టుగా వచ్చి, దూరంగా మాట్లాడుతూ యీ రామచంద్రరాజు తామూ, జాగ్రతలో వున్నారు. యింతలో మల్లుభూపతి యేమో పనివుండి లేచేటప్పటిక్కి షారాయిస్తూ వున్న సిపాయి లేవవద్దు కూర్చుండుమని అన్నాడు. అంతట రోషంవచ్చి కరవాలం తీసుకొని ఆసిపాయిని నర్కినందున్న రామచంద్రరాజు వచ్చినన్నూ సిపాయీతోటి మల్లుభూపతిని పొడిచి

దు. అంతట మల్లుభూపతి అఖరాయను గన్క రామచంద్రరాజు మనోరథసిద్ధుడై అశ్వాగ్రాన్ని సంచేసి పాలకీలోపకి పారిపోతూవున్నా యుండగా, మల్లుభూపతిగారు రాణువవారు దుఃఖపడుతూగా అతి శీఘ్రంగా పారిపోతూవున్న రాజు అడ్డం గిరి కమ్ముకున్నప్పుడు రామచంద్రరాజు యుద్ధప్రారంభం చేజాలని అన్నాని యీ వెతీసుకొని యెదురుగా నిలబడి పరసైన్యంలో అయిదుగురిని పొడిచినారు. అంతట రాణువవారు, పారిపోయి అసరాలేకుండా వుంచిన చంపి (—)కోసినోట్లో కొట్టిమరీపో...నారు. అవనిదేశం తక్కలు పక్కలు పిక్కతిన్నవిగాని దవఖం సహా చేసినారుకాదు. అక్కడ చేసిన స్వామిద్రోహం అక్కడనే కొట్టింది. యింతి కనుపడి కొట్టినదేంగాని దేశం పూసపాటివారి అనుభవములోకి రాలేదు. అటుతర్వాత ఆదేశమ్ములు మానఖరాజు నా ఖుదాయుందుకొని దేశం చేస్కొనిపోతూ వచ్చినారు. మరిఆర్నెల్ల దినముల్లు కుంఫిణీవారికింద వచ్చిన తర్వాత దేశం చేసుకుంటూవచ్చినారు. పూసపాటివార్కి ఆదేశయొక్క దరువులు సహితం తెలియదు.

యింత వివర్ణిస్తలం యిదేగాని యింకా కన్నలేదు. జాబకుగ్రాం నాయుగపట్నం లాగుప ను తుంది [illegible] రామరాజుగారు [illegible] పనర్థమానత్తై గాండ్ర[illegible]ముల కుందు ప్రవేశించి శీతారామరాజుగారు చేసిన పన్లక్కా యిని అవును యిది కాదు. అని చెప్పుతూ వచ్చిరిగన్క అంతట కొంత దయపుట్టి తమ్ముతో యిష్టంగా వుండి తన ఆటలు యిరుజరగవని విచారించి విజయరామరాజుగార్కి మాజాంతీనమిచ్చినాడు, ఆయన ఆ మొక్క మత్తుచేత వుంటే తాను సుఖంగా రాజ్యం చేసుకుంటూ వుండేవాడు. మరికొన్ని దినముల్కు అతి కాతర్పమవ్యాజాన్ విజయరామరాజుగారు పోయి పితూరీఅనుస్తూ వుండగా యింతలో శీతారామరాజుగారు రాజమహేంద్రవరంలో మసుద్దాలువారి తరపున బద్దిల్ వాలాఖాన్ అని యేలూరు రాజమహేంద్రం రెండు [illegible] వహ్యానగిరి చేస్తూవుండగా అక్కడ[illegible]దకు దండెత్తి వంగార్లతోయున నారాయణరాజు కుముందాను వెంకటరాజు మొదలయ్యినవారిని ఆవరిని ముందర అంపించి ఆ॥ తనతో నారాయణరా[illegible]ప్పన్న గారున్ను మన్యకాళ్లతోలూ నాలూరు పంక్తి సిరాజున్న్యాకృంగవర్పుకోట సంస్థానికులు వీరముకుందరాజు తమయొక్క లష్కరుతోనూ ఈసుకొని తను సలహాలతో పోయి మొవర్కు భక్త్యఖ్యలం యేర్పరిచి జాగ్రత్తచేయుంచవలెనో అటుగన బందోబస్తు చేసుకొని విజయనగరంనుంచి ముప్పయివేల లష్కరుతోటి పోయి రాజమహేంద్రవరము ముట్టడివేసి ఆరు నెలలు లడాయీచేసినారు. అప్పుడు బుచ్చన్నగారిని అంబారీమీద కూర్చుంచబెట్టుకొని తీసుకొని పోయినారు. అప్పుడు బుచ్చన్నగారి నేత్రాలు అగపడంలేదు అయినప్పటికి బుచ్చన్నగారు ఆలోచనచెప్పితే వృథా పొయ్యేదిలేదు గన్క యితని ఆలోచన వినవలెనని ఆయన చెప్పిన మాటలు అతిక్రమించేవారుకారు. యింతేగా శీతారామరాజుగార్కి విరోధమేగాని మంచిమాటలుసహాలేదు. అయినప్పటికి సమస్తానికి కీడు తలచేవాడు కాడుగన్క యితని ఆలోచన వింటూ యుండేవారు. యిప్పటి ఖబురు అన్వేషు సత్రమానం అంపించి యిందుకు యేమి ఆలోచన చేసుకోవలెనో చేసుకొమ్మనుమని చెప్పినారు. తిరుగా దుర్నాటికి యీమాటలు అన్ని ఆలోచన చేస్కొని యీప్రకారంగా నడుపుమని బుచ్చన్నగారు సెలవు యిచ్చేవారు. యీప్రకారం దుర్గంమీద రాణువ బందోబస్తుం అవుతూవుండగా శీతారామరాజుగారిన్ని బుర్రాబుచ్చన్నగారు యీసమయంలో యిట్లా నడుపవలెనని సెలవుయిస్తే చింతాకంత గూడ్కువ తక్కువ లేకుండా నడుపుకుంటూ యుండేవారు. గన్క యీస్థితి బద్దిజవాన్ ఖానుగారికి తెలిసి బుచ్చన్నగారి వద్దకి మీకు స్వాగం అర్థం యిస్తున్నా వున్నాము వారిదగ్గర మర్మం మాకు యిమ్మనిమని రాజుభారం పంపించుకున్నాను. ఆమాటలున్ను బుచ్చన్నగారు రాజుగార్కి తెలియజేసినారు. యిట్లా

కొన్ని దినములు జరిగిన తరువాత యింతలో తమ ఖుశ్బూరామరాజుల్ని తప్పించి అయితే విజ్ఞాపనాయు వారు కాకర్లపూడి వారిచేత జమాబందీ దాఖలుచేయ్యని కొప్పుండీఖర్చులు గడుపుకుంటూవచ్చి ఫంజాదారుని కోటలోనుంచి బయటరాకుండాచేసి కిల్లా మాత్రం తప్ప దేశం యావత్తూ సీతారామరాజుగారు తమ చేతిక్రిందలో వుండేలాగు చేస్తూ ని మరి ఒకదినం కోటమీదను మోజాన్ యెత్తి బరాయీ చేస్తూవుండగా సీతారామరాజుగారు అంబారీదిగి గుర్రందిగి పనులుయెత్తి వస్తూవుండగా బుచ్చన్నగారు పోయి అడ్డంతిరిగి నీవు పూసపాటియింట పుట్టి యీ రాజుల్లో యింత బుద్ధిలేకపోవడం నేను చూడలేదు. నాకు యీనాట్లు యెన్నైనా సంవత్సరములు గడచినవి. నీవు వక్కడవూ పడితే యీలష్కరులో యెవరు నిలుస్తారు. యిక యెన్నటికి యిటువంటి పనులు మాత్రం విచారించవద్దని చెయ్యిపట్టుకొని యివతల్కి తీసుకొని వచ్చినారు. ఆమాటల్కు సీతారామరాజుగారు కల్పించిన మాటలు. తుర్కవాడిచేత దెబ్బలు తినునని కల్పించినారా? మేము ముందర్కి ధైర్యంచేసి నడచినంతలో రాణువయావత్తూ ముందగనడుస్తుంది. అతిత్వరగా దుర్గంమీదకి లగ్గలుయెక్క వచ్చును. అని యిటువంటి సూత్రంమాటలు చెప్పేవర్కు ఆమాటల్కు తిరుగా బుచ్చన్నగారు అనుపరచిన మాటలు మీరు వేగం దుర్గంమీదకి లగ్గలుయెక్కడం విచారించినారు. గాని మీకు గుండుతగిలితే యీరాణువవారు యెవరయినా నిలుస్తారా లేదా? అటువంటివారేను మీరు యెన్ని కోట్లకు లగ్గలుయెక్కవలె అది విచారించిన వారు కారు. యిదిగాక మాకోటివన్నకర్లు యెవరుపట్టా ధర్వాలేదు. కాబట్టి మీరు పోరాదని తెలియచెప్పి నిలువరించి పోనిచ్చినవాడు కాడు. అదపాను పోయి వరాణువయావత్తూ లగ్గలెక్కి పోయి ఫిరంగికళ్లు చేత పడ్డారు గాని బ్రతికినారుకారు. సీతారామరాజుగారు మున్నుపడిచినట్టు నడిస్తే యీరాజ్యంకూడా గతించిపోను. బుచ్చన్నగారి ఆలోచన ధర్మానను బ్రతికినాము. తదనంతరం సీతారామరాజుగారు ప్రత్యక్షంగా రాజ్యం బుచ్చన్నగారివంటి ప్రధాని ఆలోచనవంటి ఆలోచనలేము. యిందికంటె మనకు దైవంలేదు. ఇకమీదను బుచ్చన్నగారితోటి విరోధంవుంచుకుంటే మనకు దైవసహాయంకాదు అని నానావివేకం తపనాయంలో సెల్విచ్చినాడు యీ రాజుగారికిన్ని బరాయీఅయ్యినవెన్క యీజ్ఞానం పోయి బుచ్చన్నగారితోటి తరుగా విరోధంవుంటుంది. యిక్కడ కోటమీద బరాయీ చేస్తూ, ఒకదఫరకు లగ్గలు యెక్కపోయి దండుపడిపోతూ వుంటే యిట్లా మూడుదపలు అయినతర్వాత వాలుగోమాను కోటపట్టినారు. తమఆధీనం అయినవెన్క దుర్గంలోనున్న తానాషాంమకొని రాజమహేంద్రవరం, కనుబాచేసి, యీసర్కారులు కలింగసర్కారు బందోబస్తుఅయినవెన్క నిజాముల్కువారి అధికారం వుంచుకోరాదని. బద్దిజవాల్ ఖానును సర్కార్కు అంపించేఅంతకన్న మరిపదికేలు అధికంగా అంపించి తమవకీళ్లనున్ను కూడా పంపించి తమ మనస్సు గొప్పదొర్తులు యావత్తూ తెలియవ్రాసి అంపించుకుంటే, జవాబు వారు చిత్తగించికలవు యిచ్చినమాటలు. నీవు అక్కడవున్నా మాకుజారువవున్నట్టుగా యెంచుకుంటాము. మరియేమీ ఝుడియవద్దని వకీలుతోటి యిలాగున భగవిసామాటలు. కలవుయిచ్చేవరకు యీ మాటలుయావత్తూ వకీలువ్రాసుకొని సీతారామరాజుగార్కి అంపిస్తే, తమరు రాజమహేంద్రవరములో వుండి నాల్గు కంపిణీలవారు తమతాలూకు హాయిదరాబాదు పంపించి, జవాబునార్కి కొలువుమూజరా యిస్తూవుండేవారు. యింతలో కంపిణీవారు జోగిపంతులగారిమూలముగా బందరు; యేలూరు; రాజమహేంద్రం; కళింగం; మొదలయినసర్కార్లుభోగట్టా యావత్తూ తెలిసి, నిజాముల్కువారి తరఫున యీరాజ్యా రాజకీయమాటలు జరిగిస్తూ వీరు యింకా దేశంలోకి రాకముమున్నువిజయరామరాజుగారు అనేకాలముగా మున్నాలయెక్క చిత్తానికియావత్తూ అనేచిఅక్కడనుంచివిజయరామరాజుగారితోటి కూడాజంపన జగన్నాథరాజు